17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం | 06 డిసెంబరు 2023 | పేజీలు 12



## రగులుతున్న 'సొసైటీ భూముల'
# పంపకాల చిచ్చు!

- నిబంధనలు గాలికి అనర్హులకే అగ్ర తాంబూలం..
- అధికార పార్టీ సామాజిక వర్గం చేతుల్లోకి రేగాటిపల్లి చిగిచెర్ల భూములు
- కనుమరుగవుతున్న దాదాపు 600 ఎకరాలు
- ముఖ్య నేతకు భయపడి ప్రేక్షక పాత్రలో అధికార యంత్రాంగం
- కోర్టును ఆశ్రయించేందుకు ప్రతిపక్షాల సన్నద్ధం

'అత్త సొమ్ము అల్లుడు దానం' అన్న చందంగా తయారైంది ఆ రెండు గ్రామాల భూ పంపిణీ వ్యవహారం. అధికార పార్టీ కొందరు నాయకుల భూదాహం ఆ గ్రామాల్లో చిచ్చు రగిలిస్తోంది. అధికారం అనే మదంతో వైసిపి నాయకులు తమ మాట నెగ్గేలా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి అయిన వారికే సొసైటీ భూములను సమర్పిస్తు న్నారు. ఒక విధంగా చెప్పాలంటే తమ ఇంటి సొమ్ము ఇస్తున్నట్లు డీకేటీ భూములపై ఇష్టారాజ్యంగా అనాలో చితం నిర్ణయాలు తీసుకుంటూ కనుమరుగు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

ధర్మవరం మేజర్ న్యూస్

ప్రభుత్వ లేదా సొసైటీ భూములు పంపకాలు చేయాలంటే అధికా రులు తమ నిబంధనలకు లోబడి వ్యవహరించాల్సి ఉంటుంది. ఇక్కడ అధికార పార్టీ నాయకులు అధికారులపైనే పెత్తనం సాగిస్తూ తాము చెప్పినట్టు వినాల్సిందే అంటూ రెవిన్యూ అధికార యంత్రాం గానికి హుకుం జారీ చేస్తున్నడంతో వారు సైతం కాదని చెప్పలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఇక్కడ అధికారం శాశ్వతం అనుకున్న ట్లు ఉంది అధికార పార్టీ నాయకులు. సొసైటీ భూముల నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి తమకు అనుకూలంగా ఉండేవారికి పట్టాలు పంపిణీ చేసే పరిస్థితి ఇక్కడ ఏర్పడుతోంది. అధికార పార్టీ వెంట నడిచే కుటుంబంలో ఎంతమంది ఉన్నా అందరి పేర్లు మీద పట్టాలు మంజూరు చేయిస్తున్నారు. రెండు గ్రామాల్లో 1954లో సొసైటీ ఏర్పాటు చేసుకొని అందులో సభ్యులుగా ఉన్న వారికి భూములను ఇచ్చారు. అందులో వివిధ కారణాలతో బయటకు వెళ్లిన వారి భూములతో పాటు ప్రతిపక్షాల చేతుల్లో ఉన్న భూములను సైతం బలవంతంగా లాక్కొని అధికార పార్టీ కి చెందిన సంపన్నులు వారి సానుభూతి పరులకు అందేలా పావులు కదులుతున్నారు.

సాగు భూములను ప్లాటుగా.. గత 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న సొసైటీ సభ్యుల నుంచి భూములు లాక్కొని అందులో కొంత భూమి

02 పేజీలో



## ఎన్నికల క్లైమ్స్ పెండింగ్
# లేకుండా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు
- కదిరి డివిజన్ తహశీల్దార్లు, వీఆర్వో లు, బిఎల్వోలు జిల్లా కలెక్టర్ సమావేశం

కదిరి, మేజర్ న్యూస్ : ఎన్నికల క్లైమ్స్ పెండింగ్ లేకుండా పరిష్కరించాలి అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కదిరి ఆర్డీవో కార్యాల యం లోని కదిరి ఆర్డిఓ వంశీకృష్ణ అధ్యక్షతన డివిజన్ పరిధిలోని సహా ఎన్నికల అధికారులు, తాసిల్దార్లు, సంబంధిత బిఎల్వోల తో పెండింగ్ క్లెయిమ్ పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు అందించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బల్క్‌గా అందిన దరఖాస్తులపై ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయి లో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాల న్నారు. అర్హులైన ఒక్క ఓటర్ను కూడా తొలగిం చరాదని

మిగతా 3లో



## మెడికల్ కళాశాలలో
# అయ్యవారి క్యాంటీన్

మెడికల్ కళాశాలలో ఉన్న పెద్ద రకం అయ్యవారు తన ఇష్టం వచ్చిన విధంగా వ్యవహరిస్తున్న తీరుతో సర్వత్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఇటీవలే ఆయన కళాశాల ఉన్నతాధి కారిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి తనకు ఇష్టం వచ్చిన విధంగా వ్యవహరిస్తూ ఎవరేమనుకున్నా పట్టించుకోకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాడు.

ఎలాంటి టెండర్లు లేకుండా ధారాదత్తం

ఇష్టానుసారంగా రేట్లు

పట్టించుకోని ఉన్నతాధికారులు

మిగతా 4లో

## స్థానికంగా నివాసముండరు..
# సమయపాలన పాటించరు!

సంక్షేమశాఖల్లో పలువురు వార్డెన్ల తీరిది



ఈనెల 3న ఉదయం 7:50 గంటలైనా రుద్రంపేట బైపాస్‌లోని ఎస్టీ హాస్టల్లో విధులకు హాజరు కాని వార్డెన్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ శాఖల్లో కొందరు హాస్టళ్ల వార్డెన్లు తమ పనితీరు మార్చుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోనూ.... నియోజకవర్గ కేంద్రాల్లో నివాసముం టూ విధులు నిర్వహిస్తున్న మండల, గ్రామాల్లోని హాస్టళ్లకు సమయానికి వెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. తమకు వీలు దొరికనప్పుడు హాస్టళ్లకు వెళ్లుతూ అటెండెన్స్ వేసుకుంటూ విద్యార్థులు వివరాలను రికార్డుల్లో నమోదుచేసుకుం టున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎస్సీ సంక్షేమ హాస్టల్లో అయితే విద్యార్థుల కు బయోమెట్రిక్ హాజరు ఉండటంతో కొందరు వార్డెన్లు హాస్టళ్లకు వెళ్లుతున్నా బయెమెట్రిక్ హాజరు వేసి విధి నిర్వహణ సమయం ముగియకముందే హాస్టళ్ల నుంచి వెళ్లిపోతున్నారు.

మిగతా 02



# జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మంత్రి గుమ్మనూరు జయరాం

రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందని మంత్రులు గుమ్మనూరు జయరాం, ఉషశ్రీ చరణ్ తెలిపారు. మంగళ వారం సాయంత్రం రాయదుర్గం పట్టణంలోని తీరు బజారులో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్సిపి సామాజిక సాధికార బస్సుయాత్ర సదస్సులు వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి సచివాలయాలను తీసుకువచ్చి వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి ముందుకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు చెప్పారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చాక

మిగతా 04

## రూ.20వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం మోదీనా బాద్‌కు చెందిన దళిత ఆనంద్ అనారోగ్యంతో బాధపడుతూ కర్నూల్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి తన వంతుగా రూ.20వేలు అర్థిక సాయంను వారి కుటుంబ సభ్యులకు అందించారు. అదేవిధంగా డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇంచార్ పరశు రాముడు మరియు ఆ వార్డుకు సంబంధించిన యువకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**యాడికి, మేజర్ న్యూస్ :**

స్థానిక మండల కేంద్రంలోని చవ్వ అశ్వత్ అమ్మ వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి కొడుకు చవ్వా విష్ణువర్ధన్ రెడ్డి కూతురి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వృద్ధులకు అన్నదానం చేయడం వల్ల పుణ్యం చేకూరుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మనుతో పాటు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## కస్తూర్బా స్కూల్లో విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదుపై విచారణ



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో కస్తూరిబా పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకే విచారణ డిసి డివో మహేశ్వరమ్మ చేపట్టారు. ఉపాధ్యాయులు సరిగా విద్యార్థుల పట్ల చూసుకోవడం లేదని వివిధ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను స్పందించిన డిసిడిఓ విద్యార్థులను విచారణ చేశారు. అయితే మండల కేంద్రానికి చెందిన ఓ విద్యార్థిని తల్లిదండ్రులు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయుల అనుమతి లేకుండా విద్యార్థిని బయటికి తీసుకెళ్లి తినుబండారాలు కొనిచ్చారని విచారణలో తేలింది. అయితే ఉపాధ్యాయులు అనుమతి లేనిదే బయటికి వెళ్లరాదని అలా వెళ్లవలసిన సమయం వస్తే పర్మిషన్ తీసుకొని వెళ్ళవలసి ఉంటుందని విద్యార్థిని స్వల్పంగా మందలించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఇకపై అలాంటివి జరగబోవని విద్యార్థిని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

## నేడు డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారత నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఇతర అధికారులు పూలమాలలతో నివాళులర్పించునన్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్‌రావు మంగళశారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్ కూలాల ప్రజలు, సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై నివాళులర్పించాలని ఆయన కోరారు.

## మిరప రైతులను ఆదుకోండి - సాకే గోవింద్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులను ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, మంగళవారం వెలుగులో ప్రజా పోరాట సమితి అధ్యక్షులు సాకే గోవిందు రైతు, పొలంలోకి వెళ్లి మిరప రైతులు ఎలా నష్టపోయారు మిరప పంట సాగు చేసిన, రైతు పామిడి మండల పరిధిలో గజరాంపల్లి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## స్థానికంగా నివాసముండరు... సమయపాలన పాటించరు

మొదటి పేజీ తరువాయి

మండల కేంద్రాలు, గ్రామాలల్లో బీసీ హస్టళ్లల్లో విధులు నిర్వహించే కొందరు వార్డెన్లు మాత్రం ఫోన్ ద్వారా హస్టల్ వర్కర్లకు వంటపనులు అప్పగిస్తూ ఎంత మంది విద్యార్థులకు ఎంత సరుకులు తీసుకోవాలో చెబుతూ పని కానిచేస్తున్నారు. నెల నెల ప్రభుత్వం నుంచి వేతనాలు తీసుకుంటూ, విద్యార్థుల హాజరులోనూ మాన్యువల్‌గా నమోదు చేసుకుంటున్నా విధి నిర్వహణలో అశ్రద్ద చూపుతున్నారు. వార్డెన్లు నిర్లక్ష్యం, హస్టళల్లో సమస్యలపై విద్యార్థి సంఘాల నాయకులు అనేక మార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన సందర్భాలున్నాయి. వార్డెన్ల పనితీరును పర్యవేక్షించాల్సిన ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు చూసిచూడన్నట్లు వ్యవహరిస్తుండటం వెనుక అంతర్యం ఏమిటో అర్ధం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఫెషియల్ యాప్‌లోనే సంక్షేమ హస్టళ్ల వార్డెన్లు, ఉద్యోగులు హాజరు వేయాలని ఆదేశించినా ఇక్కడ ఆ యాప్‌లో సక్రమంగా హాజరు వేయడం లేదని విమర్శలున్నాయి. సంక్షేమ శాఖల జిల్లా అధికారులు అనేకమర్లు పనితీరు మార్చుకోవాలని ఆదేశాలిస్తున్నా కొందరు మారడం లేదు. పదవ తరగతి పరీక్షల సమయం కూడా దగ్గర పడుతున్నందున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా, వార్డెన్లు తప్పనసరిగా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం జిల్లా అధికారులపై ఉంది. మరో వైపు ప్రభుత్వ హస్టళల్లో నెలకొన్న సమస్యలపై కూడా విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా వ్యాప్తంగా ఈనెల 7 నుంచి 14 వరకు హస్టల్ నిద్రకు సమాయత్తుమవుతున్నారు.

### చుట్టపు చూపులా విధులకు హాజరౌతున్న ఎస్టీ హస్టల్ వార్డెన్

అనంతపురము నగరంలోని రుద్రంపేట బైపాస్‌లో ఉన్న ఎస్టీ హస్టల్ ఉంది. ఈ హస్టల్లో మొత్తం 30 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వార్డెన్ వెంకటేసు చుట్టపు చూపులా విధులకు హాజరు అవుతున్నాడు.ఎప్పుడు హస్టల్‌కు వస్తాడో... వెళుతాడో తెలియదు. ప్రతి నెలా ప్రభుత్వం నుంచి వేతనం తీసుకుంటూ విధి నిర్వహణలో మాత్రం అన్యాయం చేస్తున్నాడు.అక్కడ వంట మనిషికి భోజనం వండి విద్యార్థులకు పెట్టాలని ఆదేశించి వెళ్లిపోతున్నాడు. ఆ వార్డెన్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న విషయం ఆ శాఖ ఉన్నతాధికారులకు తెలియదా.. తెలిసినా చూసి చూడన్నట్లు వ్యవహరిస్తున్నారా.. లేదా ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఉప్ప సర్పంచ్ పదవికి రాజీనామా

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం రామగిరి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా గత రెండు సంవత్సరాల నుండి కొనసాగుతున్నాను నా వ్యక్తిగత కారణాలవల్ల మండల అధికారికి, మంగళవారం వెంకటప్ప నాయుడు రాజీనామా పత్రం సమర్పించారు. వెంకటప్ప నాయుడు మాట్లాడుతూ నా వ్యక్తిగత కారణాలవల్ల నా ఇష్టపూర్వకంగానే రాజీనామా పత్రాన్ని సమర్పించాను. దీనిలో ఎవరు నాకు ఇబ్బందులు గాని ప్రలోభాలు గాని పెట్టలేదని రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎరి స్వామి, పల్లె శ్రీనివాసులు, వద్దే సుదర్శన, తదితరులు పాల్గొన్నారు.



## రగులుతున్న "సొసైటీ భూముల" పంపకాల చిచ్చు!

మొదటి పేజీ తరువాయి



మాత్రమే వారికి అందించి మిగిలిన భూమి మరొకరికి ఇస్తుండడంతో ఆ గ్రామాల్లో వర్గాలుగా ఏర్పాటై వారి మధ్య చిచ్చు రగిలించేలా చేస్తోంది.దాదాపు 600 ఎకరాలు పైగా భూములు అధికార పార్టీ నాయకుల చేతుల్లోకి అప్పనంగా మారిపోనున్నాయి. ఈ పరిస్థితి ధర్మవరం మండలంలోని చిగిచెర్ల, రేగటిపల్లి సొసైటీ భూముల విషయంలో జరుగుతున్న అసలైన భూదందా.

### సొసైటీ భూముల నిబంధనలు ఏమంటే..

ధర్మవరం మండలంలోని రేగటిపల్లి చిగిచెర్ల గ్రామాలలో సొసైటీలగా ఏర్పాటు ప్రభుత్వ భూమిని సొసైటీ ఆధీనంలోకి 1954లో తీసుకొచ్చారు. సొసైటీలో సభ్యులుగా ఉన్న వారికే ఆ భూములను పంచారు. అప్పటి నుంచి ఆ భూములను ఆ సంబంధిత రైతులే సాగు చేసుకుంటూ వస్తున్నారు. కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లడం వల్ల ఆ భూములపై పట్టు కోల్పోయారు. ఇలా మిగిలిపోయిన భూములపై ఆయా అధికార పార్టీలు తమ పెత్తనం కొనసాగిస్తూ వస్తున్నారు. మిగిలిపోయిన భూములతో పాటు తాజాగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన భూములను సైతం దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుని భూ పంపిణీకి సర్వం సిద్ధంచేశారు.

### చిగిచెర్ల సొసైటీ భూముల పరిస్థితి ఏమంటే..

సొసైటీ భూముల పట్టాలు ఇచ్చే విషయంలో అధికార పార్టీ నాయకులు సొసైటీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. డిసెంబర్ రెండో తేదీన ధర్మవరం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి సొసైటీ భూములను పేదల పేరుతో పంపిణీ చేశారు. 189 మంది భూ పంపిణీ చేయగా అందులో 100 మంది పైగా భూములు ఉన్నవారికి భూ పంపిణీ చేశారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ వారైతే భార్యాభర్తలు పెళ్లి కాని వారికి సైతం పంపిణీ చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా ఇప్పటికీ తమ స్వాధీనంలో ఉంచుకున్న కొంతమంది రైతుల నుంచి భూములను లాక్కొని ఇతరులకు అందులో కొంత భాగం పంచడంతో అసలైన వివాదం చెలరేగినట్లు తెలుస్తోంది. ఉదాహరణకు ఒక వ్యక్తి చేతిలో ఐదు ఎకరాల భూమి సొసైటీ ఏర్పడినప్పుడు నుంచి ఉంది. అందులో బోర్లు వేసుకుని పంట సాగు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇందులో 3 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని ఇతరులకు పంపిణీ చేయడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. వాటిని ఎదిరించలేక మిగిలిన భూమికి పట్టా తీసుకోలేక వారు పడుతున్న బాధ అంత ఇంతా కాదు. తమ ఆధీనంలో ఉన్నభూమిని పోగొట్టుకున్న రైతులు అంతో ఇంతో ఇచ్చే భూమిని తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. దాదాపు 100 మంది రైతులు తమ స్వాధీనంలో ఉన్న భూమిని పోగొట్టుకోవడంతో మిగిలిన భూమికి పట్టా తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలా ఉంటే సొసైటీ సభ్యుల నుంచి స్వాధీనం చేసుకున్న భూములను అధికార పార్టీ చెందిన వారికి పంపిణీ చేస్తుడటంవల్ల అసలైన పేద రైతులకు మొండి చేయి చూపినట్లయితే. ఇప్పుడు కొత్తగా పట్టాలు తీసుకున్నా రైతులందరూ సంపన్నులేనన్న ఆరోపణలు ప్రతిపక్షాల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

### అక్కడ ఒకే సామాజిక వర్గానికే సొసైటీ భూములు..

రేగాటిపల్లి సొసైటీ భూముల పరిస్థితి మరీ వింతగా ఉంది. అక్కడ బీసీ ఎస్సీలు అధికంగా ఉన్న వారందరికీ మొండి చేయి చూపి అధికార పార్టీకి చెందిన సామాజిక వర్గానికి మొత్తం భూ పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం చేశారు. గ్రామంలో బీసీ ఎస్సీలు భూములు లేక జీవనోపాధికోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉంది. అటువంటి వారిని గుర్తించి వారికి డికెటి భూములు ఇవ్వాల్సింది పోయి ఒకే సామాజిక వర్గానికి పంపిణీ చేయడానికి ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒకే కుటుంబంలో ఎంతమంది ఉన్నా అందరికీ దక్కే పరిస్థితి ఏర్పడుతోంది. రేగాటిపల్లి సొసైటీ కింద దాదాపు 1600 ఎకరాలు ఉండగా అందులో పట్టణ హౌసింగ్ కింద 300 ఎకరాలు దాకా స్వాధీనం చేసుకోగా మిగిలిన భూమి పై అగ్రవర్ణాలు తమ పెత్తనాన్ని సాగిస్తున్నారు. ప్రస్తుతం భూ పంపిణీకి సిద్ధం చేస్తుండగా బీసీ ఎస్సీలు అర్హులు ఉన్న వారందరినీ కాదని ఒకే సామాజిక వర్గానికి పట్టాలు ఇవ్వడానికి ఇప్పటికే అన్ని ఏర్పాటు చేసినట్లు రెవిన్యూ వర్గాల ద్వారా తెలుస్తోంది.

### అంతా అధికార పార్టీ కనుసన్నల్లోనే..

సొసైటీ ఆధీనంలో ఉన్న భూములను కాజేయాలని అధికార పార్టీ నేతలు భారీ ఎత్తున పన్నాగం పన్ని సక్సెస్ అయినట్లు సమాచారం. చిగిచెర్ల సొసైటీ కింద ఉన్న 300 ఎకరాల భూములను అధికార పార్టీ నాయకులు బలవంతంగా స్వాధీనం చేసుకుని తద్వారా రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి పట్టాలు పొందుతున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా రేగాటి పల్లెలో కూడా ఇదే పరిస్థితి తలెత్తుతుండడంతో అధికారులు కిమ్మనని పరిస్థితి ఉంది. అధికార పార్టీ నాయకుల చేతిలో అధికార యంత్రాంగం ఒక ఆట బొమ్మగా మారిందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. భూ పంపిణీ పట్టాలు సైతం వారే భర్తీ చేసి అధికారులతో సొంతం చేయించుకుంటున్నారంటే వారి దౌర్జన్యం యే స్థాయికి వెళ్ళిందో చెప్పకనే తెలుస్తోంది. అధికారుల సైతం వారి ఒత్తిళ్లకు తలొగ్గి వారు ఆడినట్లు ఆడుతున్నారు అన్న విమర్శలు కూడా లేకపోలేదు.

### న్యాయం కోసం కోర్టుకెళ్లనున్న ప్రతిపక్షాలు..

అధికార పార్టీ చేస్తున్న ఆగడాలను వారికి వంత పాడుతున్న రెవెన్యూ అధికారుల తీరుపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఇద్దరు కుమ్మక్కై పేదలకు న్యాయం చేస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీతో పాటు మాజీ ఎమ్మెల్యే సైతం పేదలకు న్యాయం జరిగేలా కోర్టులను ఆశ్రయించ నున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే భవిష్యత్తులో న్యాయ కష్టాలు అధికారులు అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడకమానదని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు కోర్టును ఆశ్రయించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## మసీద్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ముస్లింల వినతి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు కాలనీల ముస్లింలు తమకు ప్రార్థనలు చేసుకునేందుకు అవసరమైన 10సెంట్ల స్థలాన్ని కేటాయించాలని ఉరవకొండ ఖదీప్ సాబ్ 2 పి. అజీమ్ భాష ముస్లిమ్ లతో కలిసి ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. మంగళవారం సంబంధిత వినతి పత్రాన్ని స్థానిక తహశీల్దార్ శ్రీధర్ మూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా రెండో కతీబ్ సాబ్ అజీమ్ భాష మాట్లాడుతూ పట్టణంలోని జగనన్న కాలనీ, శాంతినగర్, ఈద్గా కాలనీలో కాలనీలో నివాసముండే ముస్లింలకు నిత్యం ప్రార్థనలు జరుపుకునేందుకు ప్రస్తుతం ఉన్న మస్జీద్ చాలా దూరంలో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రార్థనలు నిమిత్తం అనుకూలంగా ఉండే జగనన్న కాలనీలో మస్జీద్ అవసరమైన 10 సెంట్ల స్థలాన్ని ముస్లింలకు కేటాయించాలని విన్నవించారు. తమ వినతిని గ్రామపంచాయతీ పాలకవర్గానికి పంపి స్థలం కేటాయింపుకు కృషి చేస్తానని తాసిల్దారు శ్రీధర్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రతినిధులు ఎంపీటీసీ వన్నూరు సాబ్, ముస్కిన్ సాబ్, షాకీర్, జిలాన్, సలీం, బడే సాబ్, నూర్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కు ఇనుము కిలో రూ.23.50కు వేలం ఖరారు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పర్యవేక్షణలో పంచాయితీకి సంబంధించి తుక్కు పట్టిన ఇనుప సామాగ్రిని బహిరంగ వేలం నిర్వహించగా కిలో రూ.23.50 పైసలకు వేలం ఖరారైంది. స్థానిక ఒకటో సచివాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప, పాలకవర్గం సమక్షంలో తుక్కు పట్టిన ఇనుప సామాగ్రికి బహిరంగ వేలం నిర్వహించారు. పంచాయితీ షరతులు మేరకు రూ.5వేలు చొప్పున ధరావత్తు చెల్లించి ఏడుగురు బహిరంగ వేలంలో పాల్గొన్నారు. వేలంలో పాల్గొన్న అబ్దుల్ రెహమాన్ కిలో రూ.23.50పైసలకు వేలం పాటను దక్కించుకున్నారు. సుమారు రెండు టన్నుల పైబడి ఉన్న తుక్కు ఇనుముకు కిలో రూ.23.50పైసలు చొప్పున చెల్లిస్తే వేలం దక్కించుకున్న అబ్దుల్ రెహమాన్ కు ఇనుప సామాగ్రి అప్పగిస్తామని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున, సర్మస్, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు మీనుగ బసవరాజ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కుల గణన పక్కాగా చేపట్టాలి

### ఎంపీడీవో రామచంద్ర, మాస్టర్ ట్రైనర్ ఏఎస్‌డబ్ల్యూ రామ్మోహన్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈ నెల 9 నుంచి చేపట్టే కుల గణన కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది వాలంటీర్ల అనుసంధానంతో పక్కాగా చేపట్టాలని ఎంపీడీవో రామచంద్ర, మాస్టర్ ట్రైనర్ ఏ ఎస్ డబ్ల్యూ రామ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో రామచంద్ర, మాస్టర్ ట్రైనర్ ఎస్ డబ్ల్యూ రామ్మోహన్ మాట్లాడుతూ 1931లో దేశంలో మొదటిసారిగా కుల గణన చేపట్టారని అప్పటినుంచి అదే కుల గణన పై రిజర్వేషన్లను కల్పించి ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అయితే ఎంతో సాహసోపేతంగా సీఎం జగన్మోహన్ రెడ్డి కుల గణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కావున ఈ నెల 9 నుంచి 18వరకు జరిగే కుల గణన కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు వాలంటీర్ల అనుసంధానంతో ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క కులాలు, షెడ్యూల్డ్, నెంబర్లతో సహా రికార్డు నమోదు చేయాలన్నారు. ఈ కుల గణన పై ఇప్పటికే అనేకమార్లు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కుల గణన తో ఎవరికి నష్టం జరగదని, కేవలం కులాలను పరిగణలోకి తీసుకునేందుకు ఈ సర్వే చేపడుతున్నామని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు ప్రజలతో వాదించకుండా కేవలం ప్రజలు చెప్పే వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా వలసలు వెళ్లిన కుటుంబాలను కూడా పరిశీలన చేసి వారి యొక్క వివరాలను కూడా కుల గణన రికార్డులను నమోదు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కులాలలో సీరియల్ నెంబర్లను, ఉప కులాలను జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, మాస్టర్ ట్రైనర్ ఏ ఎస్ డబ్ల్యూ రామ్మోహన్, ఎంపీపీ పెద్దన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ దుద్దేకుంట రామాంజనేయులు, వైసీపీ మండల కన్వీనర్ మచ్చన్న, బెళుగుప్ప సహకార సంఘం అధ్యక్షులు శివలింగప్ప, ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి, ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వేతనాలు పెంచాలని అంగన్వాడీల డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, అదేవిధంగా కేంద్రాల నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీల వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు సిఐటియు నాయకులతో ఉరవకొండ తహశీల్దార్ శ్రీధర్ మూర్తిని కలిసి సమ్మెకు సంబంధించి ముందస్తు నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 8న సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలకు తెలంగాణలో ఇస్తున్న జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పని ఒత్తిడి తగ్గించాలని, యాప్ లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రాట్యూటీ వర్తింపచేయాలని, పదవీ విరమణ సమయంలో 50శాతం జీతంతో పాటు రూ.5లక్షల నగదు ఇవ్వాలన్నారు. మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చి, పెండింగ్ లో ఉన్న టి ఏ, డీ ఏ లను విడుదల చేయాలని కోరారు. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, బీమా అమలు చేయాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు చెల్లించాలని, లబ్ధిదారులకు నాణ్యతతో కూడిన సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, అంగన్వాడి సిఐటియు ప్రతినిధులు జయమ్మ, లలిత, హేమ, శివ జ్యోతి, సరోజ, హైమావతి పాల్గొన్నారు.

# ఎన్నికల క్లైమ్స్ పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. చేర్పులు, తొలగింపులు, మృతు లు సంబంధించి బిఎల్వోలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహిం చాలని సూచించారు. షిఫ్టింగ్ విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలని ఎవరైనా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తమ ఓటును మార్చు కోదలిచినట్లయితే ఎక్కడి నుంచి మార్చు కోవాలని భావిస్తు న్నారు. అక్కడ వారికి ఓటు లేకుండా ఉండే టట్లు చూడాలని, దాంతో పాటు గ్రామస భను నిర్వహించి గ్రామంలో అతని నివాసాన్ని ధృవీకరిస్తూ పలువురు సాక్షి సంతకం చేయించు కోవాలని అన్నారు. అదేవిధంగా ఫోటోగ్రాఫ్ కూడా తీసుకోవాలని తెలిపారు. ఫారం -7 విషయంలో ఎటువంటి అనుమానాలు వచ్చిన తిరస్కరించవచ్చునని అదే విధంగా, ఫారం -6 విషయంలో తగిన ధ్రువీకరణలు సమర్పిం చాలని అన్నారు. ఈ ఆర్ ఓ లు ఎప్పటిక ప్పుడు బిఎల్వోలు హాజరు అయ్యారా లేదా అనే విషయం పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నిరంతరం ఓటర్ల జాబి తా స్వచీకరణ పనిలో నిమగ్నం కావాల న్నారు. ప్రజాస్వామ్యం లో ఓటు అతి ముఖ్య మైనదని18 సంవత్స రాలు పైబడిన వారం దరికీ ఓటు హక్కు కల్పించే విధంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించి 18 సంవత్స రాలు పూర్తయిన వారందరినీ ఓటర్లుగా నమోదు చేసుకునే కార్యక్రమాలు విస్తృ తంగా అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని పేర్కొన్నారు. జనవరి 2024 సంవత్సరానికి 18 ఏళ్లు వచ్చేవారు ఓట రుగా నమోదు చేసుకో వచ్చునని రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ 18 సంవత్స రాలు పూర్తయిన వారందరినీ ఓటర్ గా నమోదు చేసేందుకు కృషి చేయాల న్నారు. జంక్ క్యారెక్టర్స్,10 కంటే ఎక్కువ



ఓట్లు వుండి పెండింగ్ లో ఉన్న వాటికి సంబం ధించి ఇంటింటి సర్వే లో పూర్తిస్థాయి విచార ణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరించాలని పేర్కొన్నా రు. బూత్ స్థాయి అధికా రులు ఓటర్ చేర్పులు, తొలగింపులు, మార్పు లు చేయడానికి ఎన్ని కల కమిషన్ సూచనలను తప్పక పాటిం చాలని తెలిపారు. ముఖ్యముగా ఫారం-7 ద్వారా తొలగింపులు చేసేటప్పుడు. తప్పక నోటిస్-13, 14 జారీ చేయాలని సూచిం చారు. బిఎల్ఓ రిజిస్ట ర్లు ప్రతి ఒక్క బిఎల్ఓ తప్పక కలిగి ఉండా లని , ఆ రిజిస్టర్ యందు గల 1 నుండి7 వరకు తప్పక ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసుకో వాలని సూచించారు. డిసెంబర్ 9 వ తేదీ ఎన్నికల క్లైమ్స్ యొక్క స్వీకరణ కు చివరి దినము కావున అంతా లోపు ఏవైనా చేర్పు లు, తొలగింపులు, మార్పులు ఉంటే అప్డై చేయాలని ఆదేశిం చారు. డివిజన్ పరిధిలో ఫారం -6 వచ్చిన దరఖాస్తులు 1773, పరిష్కరిం చినవి 180, ఇంకా పరిష్కరించవలసినవి 1593, ఫారం -7 వచ్చిన దరఖాస్తులు 1894 పరిష్కరిం చినవి 256, ఇంకా పరిష్కరించవలసినవి 1638, ఫారం-8 వచ్చిన దరఖాస్తులు 640, పరిష్కరించినవి 21, ఇంకా పరిష్కరించ వలసినవి 619 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు, తాహసిల్దా రులు సునీత, హామిద్ భాష, నరేంద్ర కుమార్, రవికుమార్, శోభ రాణి, ఎన్నికల డిప్యూటీ తాహల్దా రులు, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## పొగరూరు, అక్కజాంపల్లి గ్రామాలలో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీడీపీ అనంతపూర్ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పామిడి మండలంలోని పొగరూరు మరియు అక్కజాంపల్లి గ్రామాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముసల్ రెడ్డి మండల కన్వీనర్, ప్రతాప్ దేవరపల్లి సర్పంచ్, రామ్మోహన్ డీలర్, టి ఉదయ్, ధర్మక్క, గోవిందమ్మ, రాధా, చాగంటి గోవిందరాజులు, నారాయణ, మనోహర్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వర్గాల సంక్షేమాన్ని విస్మరించిన సీఎం జగన్ రెడ్డి

### : మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం టౌన్ న్యూస్ : తిట్లు, శాపనార్థాలే సామాజిక యాత్ర లక్ష్మా , సాధికార బస్సుయాత్రలో వైసీపీ నాయకులు బూతుపురాణం వినిపించి ప్రజలు అసహ్యించుకునేలా మాట్లాడారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం సాయంత్రం మందుబాబుల ముందు మాట్లాడిన వైకాపా మంత్రులు, ఇతర నాయకులు తనను, తమ అధినేత చంద్రబాబును పచ్చి బూతులు తిడుతూ ఊగిపోయారని ఎద్దేవా చేశారు. నాలుగున్నరేళ్లలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం, అభివృద్ధిని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి తరఫున మంత్రులు ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందుకొచ్చారని నిలదీశారు. చెప్పుకోవడానికి ఏమీ లేదు కాబట్టే తమను దూషించారన్నారు. అధికార పదవుల్లో ఉన్నవారు హుందాగా వ్యవహరించాలన్నారు. తనను, చంద్రబాబును ఆడిపోసుకోవడానికే సభ పెట్టినట్లుందని కాలవ అభిప్రాయపడ్డారు. ఓట్ల కోసం అలవికాని హామీలిచ్చి, అధికారంలోకొచ్చాక ప్రజలను గాలికొదిలేసిన నయవంచక ముఠాగా వైసీపీ నాయకులు మిగిలిపోయారన్నారు. అందువల్లే రాయదుర్గంలో సామాజిక యాత్రకు స్థానిక ప్రజల నుంచి స్పందన కరవైందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను చిత్తుగా ఓడించడానికి అన్నివర్గాల ప్రజలు ఇప్పటికే సంసిద్ధులై ఉన్నారని కాలవ స్పష్టం చేశారు.

# జెఎన్‌టియూలోని వసతి గృహాల మరమ్మతులకు ఆమోదం



**అనంతపురము బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం విశ్వవిద్యాలయం రెండవ ఫైనాన్స్ కమిటీ సమావేశం మంగళవారం ఉదయం ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో ఉపకులపతి ఆచార్య జి. రంగజనార్ధన అధ్యక్ష్యతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఉపకులపతి తెలిపారు. ముఖ్యంగా ఎల్లోరా భాయ్స్ హాస్టల్ రెన్నో వేషన్, మరమ్మత్తులకు ఆమోదించారు. శిల్పా గర్ల్స్ హాస్టల్ రెన్నో వేషన్ మరియు రిపేర్ వర్క్స్ ను ఆమోదించారు. అలాగే హంపి హాస్టల్ ఫర్నీచర్ వర్క్స్ ను ఆమోదించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ పైన తెలిపిన పనులు అన్నింటికీ త్వరలోనే టెండర్లు ఇవ్వనున్నామని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ సమావేశం లో రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, పాలక మండలి సభ్యులు డాక్టర్ డి. హరిచంద్ర రామ, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, అంజలీ జేమ్స్ఆన్ లైన్ ద్వారా పాల్గొన్నారు, ఆచార్య యన్.విశాలి, ఫైనాన్స్ ఆఫీసర్ మహమ్మద్ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పొలంలో పంట కోత ప్రయోగాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేరమెట్ల గ్రామంలో మొక్కజొన్న పంట కోత ప్రయోగాలు సూపర్ వెజినరి అధికారి శుభకర్, ఇన్సూరెన్స్ కంపెనీ ఏజెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం సూపర్ విజయనరీ అధికారి శుభకర్, ఇన్సూరెన్స్ అధికారి, వ్యవసాయ సిబ్బంది, రైతుల సమక్షంలో మొక్కజొన్న దిగుబడులు లెక్కించారు. గ్రామానికి చెందిన మహిళా రైతు జి. వరలక్ష్మి సొంత పొలంలో సాగుచేసిన మొక్కజొన్న పంట తొలగించి దిగుబడి లెక్కించారు. 5×5 మీటర్ల వైశాల్యంలో ఉన్న మొక్కజొన్న పంటను తొలగించి దిగుబడి లెక్కించగా 11 కేజీల 10 గ్రాముల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. చీడపీడలు, తెగలు పంటను ఆశించడంతో ఆశించిన దిగుబడి రాలేదని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది గంగాధర్, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పెద్ద ముష్టూర్ గ్రామంలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి శుభకర్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు లబ్ధిదారుల వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి కే సిబ్బంది రాధిక పాల్గొన్నారు.

## సామాజిక సాధికారత బస్సు యాత్రకు వేలాది మంది వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు రాక

### జై జగన్ అంటూ ఎంపీ, మండల నాయకుల నినాదాలు

### కాపు పిలుపుకు భారీగా తరలివచ్చిన ప్రజలు

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాపు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు, నాయకులు రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి పిలుపుతో భారీగా రాయదుర్గానికి తరలివచ్చారు. రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికారత బస్సు యాత్రకు ప్రతి గ్రామం నుండి వేల సంఖ్యలో తరలి రావడం విశేషం. రాయదుర్గం పట్టణంలోని సామాజిక సాధికారత నినాదంతో బళ్లారి బస్టాండ్ రోడ్డు నుండి రాయదుర్గం అతిథి గృహము వరకు అపూర్వ రీతిలో ఉత్సాహంగా వేలాదిమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వీరితోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు విజయ యాత్రలో పాల్గొని కాపు రామచంద్రారెడ్డి పిలుపుతో జై జగన్ జై కాపు రామచంద్రారెడ్డి అంటూ నినాదాలతో రాయదుర్గం మారుమ్రోగింది. కాపు పిలుపుతో గ్రామాల నుండి నియోజకవర్గంనకు రావడం దుర్గం ప్రజలకు రాజ్యాధికారం పొందిన వైనాన్ని ప్రజలకు కార్యకర్తలు చూపించారు. రాబోయే రోజుల్లో 2024లో మరోసారి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి అధికారం కట్టేలా ప్రజలు తరలిరావడంతో, కార్యకర్తలకు ప్రజలకు ఉత్సాహాన్ని కనిపించింది. మండల కన్వీనర్ వన్నూరు స్వామి, అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ భోజ రాజు నాయక్, జాజుర్ కల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఓబులాపురం సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు పెద్ద సంఖ్యలో ప్రజలు వాహనాలు డి హీరేహాల్ మండలం నుంచి తరలిరావడం మరోసారి ఎమ్మెల్యే గెలిపించే విధంగా చోటుచేసుకుంది.



## మెడికల్ కళాశాలలో

# అయ్యవారి క్యాంటీన్

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్**




అనధికారికంగా కళాశాల ప్రాంగణంలో యానిమల్ హౌస్ ను క్యాంటీన్ గా మార్చి తన లోపల ఉన్న అక్కసును వెళ్ళగక్కున్నాడు. గడిచిన 23 సంవత్సరాలుగా ఎలాంటి క్యాంటీన్ లేకుండా సాఫీగా సాగిపోయిన కళాశాలలో ఈయన గారి పెత్తనంతో కొత్త కొత్త సిద్ధాంతాలను రూపొందించి వాటిని అమలు పరుస్తున్నానంటూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న తీరు సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. కళాశాల ప్రాంగణంలో ఉన్నతాధికారుల నేపథ్యంలో వారి ఆదేశాల మేరకు క్యాంటీన్ నిర్వహించేందుకు టెండర్లు పిలిచాల్సిన కనీస బాధ్యతను కూడా ఉన్నతాధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా ఆయన అనుకున్నదే తరుణంగా భావించి క్యాంటీన్ ను ఏర్పాటు చేశాడు. ప్రముఖ రాజకీయవేత్తకు దానిని కట్టబెట్టి తన లోపల ఉన్న అక్కసను వెళ్లగక్కుకున్నాడు.

### యానిమల్ హౌస్ ను క్యాంటీన్ గా మార్చి

నేషనల్ మెడికల్ కమిటీ ఆదేశాల మేరకు ప్రతి కళాశాలలో తప్పనిసరిగా యానిమల్ హౌస్ ను ఏర్పాటు చేయాలి. మెడికల్ కళాశాల పరిధిలో దానిని ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యాబుద్ధులు కావచ్చు ఇతర అవసరాలకు కావచ్చు వాటిని చూపించాల్సిన బాధ్యత ఉంది. దీనిని పూర్తిగా విస్మరించి అక్కడ క్యాంటీన్ ఏర్పాటు చేయడం ఏమిటని అనేకమంది ప్రశ్నిస్తున్నారు. గత 23 ఏళ్ల నుంచి నిర్వహణలో లేని క్యాంటీన్ ను ఎలాంటి అనుమతులు ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా తన ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడం ఏమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. దీనికి ఆయన సొంత నిర్ణయాలతో కళాశాలను రెస్టు పట్టించేందుకు పూనుకున్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించి నగరం పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులను సైతం సంప్రదించకుండా కేవలం తన స్వార్ధ ప్రయోజనాలకు అందులో వచ్చే మామూళ్ల కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని పెద్ద ఎత్తున విమర్శిస్తున్నారు. రాజకీయ నాయకులకు అడిగే అవసరం లేదనే ఉద్దేశంతోనే వారిని డమ్మీలుగా చేసి ఆయన ఈ వ్యవహారాన్ని మొత్తం చక్కదిద్దారని పెద్ద ఎత్తున కళాశాల వర్గాలు గుసగుసలాడుతున్నారు. ఆయన వ్యవహరిస్తున్న తీరుపై కళాశాల కు సంబంధించిన అనేకమంది తీవ్ర వ్యతిరేకాన్ని వ్యక్తం చేస్తున్న ఆయన ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

### అయ్యో బాబోయ్ రేట్లు

మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన క్యాంటీన్లో రేట్లు అయ్యో బాబోయ్ అన్నట్లుగా ఉన్నాయి. సాధారణంగా కళాశాలలు పాఠశాలలు విద్యాసముదాయాల వద్ద వాటి ప్రాంగణాలలో ఏర్పాటు చేసే క్యాంటీన్లలో పరిమితికి తగ్గ రేట్లను ఏర్పాటు చేయడం ఆనవాయితీ. కానీ మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన క్యాంటీన్లో రేట్లు చూస్తే గుండె ధబేల్ అనే విధంగా ఉన్నాయి. ఇష్టం వచ్చినట్లు రేట్లను నిర్దేశించుకొని వారికి వారే ఆమోదం తెలుపుకొని క్యాంటీన్ ఏర్పాటు చేశారని విమర్శిస్తున్నారు. అనధికారికమైన క్యాంటీన్ కాబట్టి రాత్రికి రాత్రే ఏర్పాటు చేసేసి ఎలాంటి అనుమతులు ప్రారంభాలు లేకుండా సాఫీగా సాగిపోయే విధంగా దీనిని నిర్వహిస్తున్నారు. అడిగేవారే లేకపోవడంతో వీరు ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని అనధికారిక క్యాంటీన్ మూసివేయాలని కోరుతున్నారు.



# జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పెద్ద పీట వేసి చాలామందికి మంత్రి పదవులు ఇచ్చి రాజకీయ అభివృద్ధికి దోహదంపడ్డారని వివరించారు. రాష్ట్రంలో ప్రజలకు రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయలను ప్రజలకు పంపిణీ చేసిన గొప్ప చరిత్ర కలిగిన జగన్ ప్రజలు మరొకసారి దీవించాలని కోరారు. నాడు నేడు ద్వారా పాఠశాలలో అనేక వస్తువులు ఏర్పాటు చేసి పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి తిరుగులేని నాయకుడిగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. అందరి తలరాతను బ్రహ్మ రాశాడని అనుకుంటున్నారేమో గాని మన ఆంధ్ర వాళ్ళ ప్రజల రాతను సీఎం జగన్ రెడ్డి రాశారని మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ప్రజలందరికీ నవరత్నాలు ఇస్తే మా నాయకులు 99 రత్నాలు ఇచ్చి రాజకీయంగా అభివృద్ధి చేశారని అన్నారు అమ్మ ఒడి ద్వారా మన పిల్లలందరికీ చదువులు నేర్పిస్తూ రాష్ట్ర ప్రజలకు మేనమామగా నిలిచిన జగన్ను మరొకసారి దీవించాలని కోరారు. ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలకు సీఎం జగన్ అన్నం పెడుతున్నాడని ప్రజలు గుర్తించుకోవాలని అన్నారు. మహిళలకు పుట్టినరోజు సెంటర్ ఇచ్చి ఆస్తిలో వాటా ఇచ్చి రిజిస్టర్ చేయించిన ఘనత సీఎం జగన్కు దక్కుతుందని అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే అందరి జీవితాలు మారాలంటే మరొకసారి చెయ్ జగన్ సీఎం గా చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు స్థానిక మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అబద్ధాలకు చిరునామాగా నిలిచారని అన్నారు. అవినీతి అక్రమాలతో ఇసుక మట్టి దోపిడీ చేస్తూ లక్షల కోట్ల రూపాయల వెనకేసుకుని ప్రస్తుతం మా పార్టీ మైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్న కాలువ శ్రీనివాసులకు ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని మండిపడ్డారు ఏదేమైనా ప్రజలు ప్రతి విషయాన్ని గుర్తుంచుకుంటారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. అనంతరం మంత్రి ఉష మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలో వచ్చాక అన్ని కులాల వారికి మంత్రి పదవులు ఇచ్చిన ఘనత సీఎం జగన్కి తగ్గుతుందని వివరించారు. నేను కురువ సమాజ వర్గానికి చెందినప్పటికీ నన్ను పిలిచి మంత్రి పదవి ఇచ్చిన గొప్ప మనసున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు జగన్మోహన్ రెడ్డి అన్ని కులాలు, మతాలు వర్గాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమలు సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రంగయ్య ఏపీఐఎస్ఎఫ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు నర్సింహయ్య, మైనార్టీ నాయకుడు అహ్మద్, జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, రజక సంఘం నాయకుడు మీసాల రంగన్న ,ఎమ్మెల్సీ మంగమ్మ టీడీడీ చైర్మన్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయానికి రూ. 50 వేల విరాళం

తాడిపత్రి శ్రీ చింతల వెంకటేశ్వర స్వామి దేవస్థానము, స్వామీ వారి వైకుంఠ ఏకాదశి సర్వదర్శనం గ్రామోత్సవం, కార్యక్రమాల కొరకు 50 వేల రూపాయలు దేవాలయం కమిటీ సభ్యులకు గోనుగుంట్ల సూర్యనారాయణ అందించి తన దాతృత్వం చాటుకున్నారు.

**- అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

## జగనన్న గృహ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

### - ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి



అమడగూరు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధి లోని అన్ని గ్రామ పంచాయతీలలోని జగనన్న గృహ లబ్ధిదారుల సమస్యల పరిష్కారాం కోసం లబ్ధిదారులకు అందు బాటులో ఉండేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదా రులకు అందాల్సిన సిమెంట్, బిల్లులు, తదితర సమస్యల పరిష్కారానికి మండల హౌసింగ్ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు కార్యక్ర మంలో పాల్గొని ఈనెల 6న మహమ్మదాబాద్, 7న చినగానిపల్లి, 8.న గుండు వారి పల్లి, 9న తుమ్మల, 10న జెకె పల్లి, 11న పూల కుంటపల్లి, 12న చీకిరేవులపల్లి, 13న కసముద్రం. 14న అమడగూరు గ్రామ పంచాయతీల వారిగా పర్యటించి గృహ లబ్ధిదారుల సమస్య లను పరిష్కరిం చడానికి కృషి చేస్తామని, ఆయన ఓ ప్రకటన లో తెలిపారు. గృహ లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఆయా పంచాయతీలలో అధికారులు పర్యటిం చినప్పుడు వారి సమస్యలను తెలుప వలసిందిగా ఆయన మండల ప్రజలను కోరారు.

## విద్యార్థుల్లో పలు అంశాలపై అవగాహన



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు ర్యాగింగ్ నిరోధం, మాదక ద్రవ్యాల పర్యవసనాలు, బాల్య వివాహాల చట్టం, దిశ యాప్, సైబర్ నేరాలు, డయల్ - 100, రోడ్డు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, తదితర అంశాలపై అవగాహన చేశారు. విద్యార్థి దశ నుండే వీటి పట్ల అవగాహన కల్గిఉంటే ముస్ముందు జీవితంలో ఎంతో దోహదం చేస్తాయని ఆయా పోలీసు అధికారులు సూచించారు.

## ఆడుదాం.. ఆంధ్రాతో సత్తాచాటండ..!

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :



మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న మండల పరిషత్ పాఠశాల నందు ఎంపీడీఓ తేజ్యోష్ణ , జడ్పీటీసీ నీలం భాస్కర్ , ఎంఈఓలు గురు ప్రసాద్ , లింగా నాయక్ స్థానిక సర్పంచు పార్వతి గ్రామ సచివాలయాలకు మంజూరైన క్రీడాకిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ.. క్రీడల్లో మంచి ప్రతిభ ఉన్నవారికి జగనన్న చేపట్టిన "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమం ద్వారా తమ సత్తాను చాటుకునే అవకాశం వచ్చిందన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు మండలం నుంచి ఎంపిక కావాలన్నారు. ఇప్పటికే క్రీడాకారుల రిజిస్ట్రే షన్ కార్యక్రమం గ్రామ సచివాలయాల్లో జరుగుతోందన్నారు. ఉత్సాహవంతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంపీడీఓ గారు మాట్లాడుతూ.. మండలంలోని 19 గ్రామ సచివాలయాలకు కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం "ఆడుదాం - ఆంధ్రా" పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ దామోదరమ్మ , పీఈటీ గోపాల్ రెడ్డి , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### కంచి రెడ్డి ఫౌండేషన్ ద్వారా

## పెద్దమ్మ తల్లి గుడికి రూ. 50వేలు విరాళం

శింగనమల మేజర్ న్యూస్ : మండలంలోని తరిమెల గ్రామంలో ఉండే కంచిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచిరెడ్డి కరుణాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సింగనమల మండలంలోని నిదన వాడ గ్రామంలో ఉండే గ్రామ దేవత అయిన పెద్దమ్మ తల్లి దేవాలయం గోపురం నిర్మాణం కోసం కంచి రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ. 50 వేల రూపాయలు నిదన వాడ గ్రామ ప్రజలకు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచిరెడ్డి కృష్ణారెడ్డి, కంచిరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,. అమర్నాథ్ రెడ్డి, రెడ్డి,అప్పిరెడ్డి, అరుణ్ ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



### వందమంది బాబులొచ్చినా....

## మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి

### - కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే దుద్దుకుంట



**అమడగూరు, మేజర్ న్యూస్ :**
చంద్రబాబు, లోకేష్ బాబు, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ బాబు, పల్లె బాబులు వారితో పాటు వందమంది బాబులొచ్చిన మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని జేకేపల్లి, మహమ్మ దాబాద్, కసముద్రం గ్రామపంచాయతీలలో వైఎస్ఆర్సిపి గ్రామస్థా యి కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. తొలుత జేకేపల్లి గ్రామ పంచాయతిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం లో కార్యకర్తలను ఉద్దేశించి. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టా రని, ప్రతి సంక్షేమ పథకం కుల మతా లకు, పార్టీలుకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు పచ్చ చొక్కాలకు మాత్రమే అందేవని దాంతో అర్హుల అయినా నిరుపేదలు పూర్తిగా నష్టపోయా రని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కేవలం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జన్మభూ మి కమిటీ సభ్యులు మాత్రమే ప్రభుత్వ సొమ్మును అప్పనంగా భోంచేసారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. అంతేగాక తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వైయస్సార్సీపీ నాయకులు, కార్య కర్తలపై అక్రమంగా కేసులు పెట్టారని, ఆ సమయంలో పార్టీ కార్యకర్తలకు నాయకు లకు అండగా ఉండి వైఎస్ఆర్సి పార్టీకి పుట్టపర్తి నియోజక వర్గం లో ఎంతో కష్టపడి 2019 ఎన్ని కల్లో కార్యకర్తలు, నాయ కులు కష్టంతో అధికారంలోకి వచ్చామని, అయితే కొంతమంది అవకాశవాదులు, లోపాయకరంగా ఒప్పందం చేసుకుని పార్టీని భ్రష్టు పట్టిస్తు న్నారని అలాంటి వారికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, గట్టిగా బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు సూచించారు. అలాగే వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగున్నర సంవత్సర కాలంలోనే పుట్టపర్తి నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానన్నారు. ఆమడగూరు మండలంలో ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని, పుట్టపర్తి శాసనసభ్యులుగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త గట్టిగా పని చేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలప్రసాద్ రెడ్డి, వైయస్సార్సీపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, సర్పంచులు నరసమ్మ, ఆదినారా యణ, శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు, నారాయ ణ, సురేందర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు బొట్టు స్వామి, నాయకులు చిన్నప్ప, లక్ష్మీనారా యణ, ఆన్సర్, సిబక్ తుల్లా, పొగాకు భాష, మీసాల నాగరాజు, మల్లికార్జున, గోపాల్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఉత్తప్ప, గంగులప్పా, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమం

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
దేశానికి ఆదర్శంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిలుస్తోందని నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమమునకు సంబంధించిన క్రీడా సామాగ్రిని మంగళవారం నగర మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డి,కమిషనర్ భాగ్యలక్ష్మి లతో కలసి సచివాలయ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ యువతలో ఫిజికల్ ఫిట్నెస్ పెంచుకునేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఒక మంచి అవకాశమని,ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఆటలు ఆడి ఆరోగ్యంగా ఉందామని మేయర్ పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ నిర్వహించని విధంగా యువతను క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్టంలో శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో అన్ని రంగాలలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. విద్య, వైద్య రంగాలలో నాడు నేడు కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు పెంపొందించి దేశానికే ఆదర్శంగా విద్య వైద్య రంగాలలో తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన విద్య వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. నేడు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కూడా దేశ చరిత్రలోనే అతిపెద్ద క్రీడా సంబరంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ క్రీడలలో ప్రతిభ ఘనపరిచిన క్రీడాకారులకు పెద్ద ఎత్తున ప్రోత్సాహాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తూ వారు మరింత ఉన్నత స్థాయికి చేరేలా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి సచివాలయంకు ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించిన కిట్లను అందించడం జరిగిందని యువత ఆయా క్రీడల్లో తమకున్న ఆసక్తిని, ప్రవీణాన్ని బట్టి పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లుసైఫుల్లా బేగ్, కమల్ భూషణ్,అనిల్ కుమార్ రెడ్డి,శేఖర్ బాబు,శ్రీనివాసులు, అదనపు కమిషనర్ - రమణారెడ్డి, వైసీపీ నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, రామచంద్ర, న,రవి,కార్యదర్శి: శ్రీనివాసులు,ఈఈ సూర్యనారాయణ, డిఈ ద్రాక్షాయణి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణనపై సమీక్ష..

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన సర్వే లో భాగంగా సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర కుల ఆధారిత డేటా సమీకరణపై మండల పరిషత్ కార్యాలయంలోమంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీఓ తేజ్యోష్ణ అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, సంక్షేమ విద్యా సహాయకులు, గ్రామ రెవిన్యూ అధికారులు, మరియు కుల సంఘ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన జీవన విధానము రూపకల్పనకు అన్ని కులాల వర్గాల ప్రజల సాంఘిక, ఆర్థిక, విద్య భౌగోళిక, జీవన ప్రమాణాల ఆధారంగా సమగ్ర కుల ఆధారిత సమాచారము సేకరించడానికి కార్యచరణ మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో అమలుపరచుటకు ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. షెడ్యూలు మేరకు ఈ నెల 09 తేదీ నుండి సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఈ నెల 18 తేదీ నాటికి కుల గణన సర్వే పూర్తి చేయ వలసి వుంటుంది. వీటి కోసం ప్రభుత్వం ఒక యాప్ ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి , జడ్పీటీసీ , మండల స్థాయి నుంచి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శిలు, వెల్ఫేర్ సహాయకులు, వీఆర్వోలు, కేజీవిబి, గిరిజన సంక్షేమ పాఠశాల, కుల సంఘా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# భూమి యాజమాన్య హక్కుల చట్టంను రద్దు చేయాలి

**- పెనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం సమావేశ భవనం నందు సమావేశాన్ని నిర్వహించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు భూమి హక్కుల యాజమాన్య చట్టంలో అమల్లోకి తీసుకొని వచ్చారని, సదరు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం యాజమాన్యం హక్కులకు భద్రత కల్పించేందుకు మరియు భూ పరిపాలన పద్ధతిని మెరుగుపరిచేందుకు అని పేర్కొన్నప్పటికీ, సదరు చట్టంలోని అంశాలు లక్ష్యానికి విరుద్ధంగా ఉండటమే కాక, వ్యక్తిగత ఆస్తులపై ప్రజా హక్కులను కాలు రాసే విధంగా ఉన్నదని, అలాగే న్యాయస్థానంలో పరిధిలోని హక్కులను నిర్ధారించే అధికారం ను రాష్ట్ర ప్రభుత్వాధికారులకు కట్టబెట్టడం రాజ్యాంగ మరియు చట్ట వ్యతిరేకము అన్నారు. ఈ చర్య వలన ప్రజల వ్యక్తిగత ఆస్తి హక్కుల విషయంలో విపరీతమైన రాజకీయ జోక్యము అధికారుల అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయి ప్రజలకు తీవ్ర నష్టం కలిగించడమే కాక భూ కబ్జాదారులకు ఒక వరంగా మారుతుందని కావున ఈ చట్టంలో ప్రభుత్వము ప్రజలు వ్యక్తిగత ఆస్తుల హక్కుల నిర్ధారించుట కు సరైన ప్రతిపాదనలు చేయకుండా హక్కుల నిర్ధారణ చేయుటకు పాటించవలసిన విధివిధానాలను రూపొందించ కుండా సంబంధిత అధికారుల విలక్షణకు వదిలివేయుట న్యాయ సూత్రాలకు విరుద్ధము. ఈ చట్టం ప్రకారము ప్రజల ఎవరైనా ఆస్తి హక్కుల గురించి అప్పీలు దాఖలు చేయాలంటే రాష్ట్రస్థాయిలో ఓకే అప్పిలెట్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం వలన కక్షిదారులకు ఖర్చులు, ట్రిబ్యునల్ కు పని భారం పెరిగి, కేసులు పెరిగిపోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. అందువలన ఈ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వము వెంటనే వెనక్కి తీసుకోవాలని, డిసెంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు కోర్టు విధులకు బహిష్కరిస్తూ ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాలు చేయాలని వారు అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్, శివశర్మ, నాగిరెడ్డి, శ్రీనివాసులు, జావిద్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి

**ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంపీ సుబ్బారావు డిమాండ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి మూడు రోజులు పాటు కోర్టు విధులను బహిష్కరించడం జరుగుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంపీ. సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు బార్ అసోసియేషన్ లో న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకమైన ఈ చట్టాన్ని రద్దు చేయాలనీ, దీని ప్రకారం స్థిరాసి విషయంలో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధిలో నుంచి తప్పించి, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లాస్థాయి ట్రిబ్యునల్ కు అప్పగిస్తారన్నారు. ఈ ట్రిబ్యునల్ నిర్ణయంపై అప్పిలు అధికారం హైకోర్టుకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా సహజ న్యాయ సూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణ పై అవకాశం ఉంటుందని తెలిపారు. వీరిపై రాజకీయ ఒత్తిళ్లు ఉండే అవకాశం ఉంటుందని సామాన్యుడికి అన్యాయం జరిగే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. స్థిరాస్తి హక్కులు, వివాదాలు, పరిష్కారం న్యాయవ్యవస్థ పరిధి నుంచి తొలగించి, రాజకీయ కబంధ హస్తాల చేతుల్లోకి తీసుకొనే అవకాశం ఏర్పడుతుందన్నారు. న్యాయ నిపుణులతో సంప్రదించకుండా ప్రజాభిప్రాయం లేకుండా ఏకపక్షంగా రూపొందించిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మంగళవారం సత్య సాయి జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ ఎన్ విష్ణు ఆదేశాల మేరకు పెనుకొండ పరిధిలోని బిటిఆర్ కాలనీలో గల ఎంపిపి స్కూల్ నందు స్థానిక మహిళలకు మత్తు మరియు ఇతర మాదకద్రవ్యాలు, వాటి వినియోగము వలన కలిగే అనర్థాలు తద్వారా కుటుంబానికి కలిగే నష్టాల మీద, అదే విధంగా నేటి సమాజంలో మహిళలు మరియు చిన్న పిల్లల మీద జరిగే అకృత్యాలు వాటి నివారణ కొరకు ప్రభుత్వము రూపొందించిన చట్టాలు మరియు రక్షణలు గురించి సెబ్ సిఐ సిహెచ్ వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెనుకొండ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ అయిన డా క్రాంతికుమార్ మరియు డా ఎమిమా కూడా పాల్గొని మత్తు పదార్థాల వినియోగము వలన కలిగే ఆరోగ్య సమస్యల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సెబ్ ఎస్సై రెహనాబేగం, స్కూల్ హెడ్ మాస్టర్ అడివన్న మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితునికి నగల బ్యాగు అప్పగింత



**ముదిగుబ్బ మేజర్ న్యూస్.** మంగళవారం సాయంకాలం బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తికి చెందిన నగల బ్యాగు కనిపించకపోవడంతో బాధితుడు డయల్ 100 కు ఫిర్యాదు చేయగా స్థానిక పోలీసులు తక్షణమే స్పందించి నగల బ్యాగును సేకరించి బాధితునికి అప్పగించారు. గాండ్లపెంట మండలం సోమయాజులపల్లికి చెందిన నరేష్ అనే వ్యక్తి కదిరి నుండి అనంతపురం ప్రయాణిస్తూ అనంతపురంలో తన నగల బ్యాగు కనిపించకపోవడంతో డయల్ 100 కు ఫిర్యాదు చేశారు, తనతోపాటు అదే బస్సులో కదిరి నుండి కొందరు యువకులు జమాత్ కోసం ముదిగుబ్బలో దిగిన విషయాన్ని పోలీసులు దృష్టికి తీసుకురాగా స్థానిక పోలీసులు స్థానిక మసీదులకు చెందిన పెద్దల దృష్టికి తీసుకొని వచ్చారు, జమాత్ యువకులు పొరపాటున బ్యాగు తీసుకొని వెళ్లి ఉంటారని దానిని అప్పగించాలని వంశీకృష్ణ మత పెద్దలకు తెలపడం జరిగిందన్నారు, జమాత్ యువకులు హడావుడిగా దిగే సమయంలో పొరపాటున బాధితుని నగల బ్యాగు తీసుకుని వచ్చినట్లు గుర్తించి వాటిని పోలీసులకు అందజేశారు, ఫిర్యాదుదారుని స్టేషన్కు పిలిపించి అందులోని వివరాలు పరిశీలించి బాధితునికి అప్పగించారు, ఆ బ్యాగులో సుమారు 50 వేల రూపాయలు విలువ చేసి బంగారు, వెండి నగలు, దుస్తులు ఉన్నాయని ఆయన తెలిపారు, సకాలంలో బాధితుడు ఫిర్యాదు చేయగా తమ సిబ్బంది భాస్కర్ ఓబులేసు సూర్యనారాయణ నరసింహులు జనార్దన్ సకాలంలో స్పందించి తప్పిపోయిన బ్యాగును తీసుకొని రావడంలో సహకరించినందుకు ఎస్సై వారిని అభినందించారు, పోయిందనుకున్నా తన బ్యాగు తనకు అందించిన పోలీసులకు జమాత్ పెద్దలకు బాధితుడు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కుల గణనపై రౌండ్ టేబుల్ సమావేశం

**- మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల ఆరవ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక ఆర్థిక పరిస్థితులకు చెందిన సమగ్ర కుల డేటా సేకరించుటకు నిర్ణయించడం , ఇందులో భాగంగానే పట్టణ స్థాయిలో ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణంలో ఉన్న వివిధ కుల సంఘాల లీడర్లు, మేధావులు, మున్సిపల్ అధికారులు, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, స్థానిక విద్యాసంస్థల ప్రిన్సిపాల్ లు ,డిప్యూటీ తాసిల్దార్లు, వీఆర్వోలు, వార్డు అడ్మిన్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ కార్యదర్శులతో ఈ రౌండ్ టేబుల్ సమావేశమును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వీరందరితో తదుపరి కుల గణనలపై తగు సూచనలు సలహాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున అందరూ ఈ రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయవలసినదిగా వారు కోరారు.

## మాజీ ఎంపీపీ టిడిపిలో చేరిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ ఎంపీపీ ఈ నెల ఏడవ తేదీన తెలుగుదేశం పార్టీలోకి చేరనున్నట్లు మాజీ ఎంపీపీ సాకే మద్దిలేటి తెలిపారు. ఈ సందర్భంగా వారు వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సమక్షంలో తాను టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. తాను టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేయడం జరిగిందని అయితే కొన్ని అనివార్య కారణాల వలన 2019 లో వైసీపీ పార్టీలో చేరడం జరిగిందన్నారు. జగన్ పరిపాలన నచ్చకపోవడంతో తిరిగి నా సొంత గూటి అయిన టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

## నారనాగేపల్లిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం నారనాగేపల్లి సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలలో లబ్ది చెందిన నగదు బదిలీ డిజిటల్ బోర్డ్ ఆవిష్కరణను ఎంపిపి చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే వైస్సార్సీపీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి నారాయణరెడ్డి, జెట్టి మారుతిరెడ్డి, ఆర్.ఏ రవిశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నాగార్జున, ఎంపిటిసి నాగేంద్రప్ప, లక్ష్మీనారాయణరెడ్డి, డీలర్ మహేష్ రెడ్డి, లక్ష్మి నారాయణప్ప, యం.పి.డి.ఓ. రాబర్ట్ విల్సన్, ఈఓఆర్డీ కేశవరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

**- తహశీల్దార్ యుగేశ్వరి దేవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ఆయుధం లాంటిదని, 18సంవత్సరాలు వయసు గల వారందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ యుగేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే బీఎల్ఓ ల ద్వారా అర్హత గల వారందరికీ కూడా ఓటు హక్కును కల్పించడం జరిగిందని, ఈ నెల 2వ, 3వ తేదీలలో కూడా ఆర్డీవో రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ ను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఓటు హక్కును పొందుటలో పాటించాల్సిన నియమ, నిబంధనలను బిఎల్ఓ లకు పలుమార్లు శిక్షణా తరగతులు కూడా నిర్వహించమన్నారు. ఫారం-6 లో నూతన ఓటరుగా నమోదు, ఫారం-7 లో ఓటర్ కార్డులో తొలగింపులు, ఫారం-8 లో చేర్పులు, మార్పులు బదిలీలు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 9వ తేదీ వరకు మాత్రమే ఉందని, బి ఎల్ వో లకు తగిన ఆధారాలతో వెళ్లాలని తెలిపారు. కావున ఈ ఓటు హక్కు అనే కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని తమ ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకోవాలని తెలిపారు.

## 10న ఉచిత కంటి వైద్య శిబిరం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శివానగర్, ఏడు కొళాయి స్కూల్ దగ్గర, పార్కు ఏడవ వార్డు సచివాలయం నందు ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీ చౌడేశ్వరి దేవి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరమును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు వీరే శ్రీరాములు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు హాజరుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా చేనేతల పిల్లలు, పెద్దలు, వృద్ధులకు అందరికీ కంటికి సంబంధించిన సమస్యలకు డాక్టర్ చేత ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా కంటి పొరలు వచ్చి కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు హాస్పిటల్కు రెఫర్ కూడా చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని పట్టణంలోని చేనేత కార్మికులు ఈ శిబిరంలో పాల్గొని, తమ కంటిని కాపాడుకోవాలని తెలిపారు.

# విద్యార్థులకు హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్**



: చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాడిమర్రి మండలంలో శ్రీ సత్యసాయి జిల్లా లో పలు గవర్నమెంట్ కాలేజీ నందు హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం వారు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ కాలేజీ నందు విద్యార్థులకు ప్రపంచ ఎయిడ్స్ దినం హెచ్ఐవి పైఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ పోతలయ్య, జోనల్ సూపర్వైజర్ , కే పెద్దన్న మాట్లాడుతూ ఎచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారి పట్ల వివక్షత- చిన్న చూపు చూడరాదు అని జెలియజేడం జరిగింది. అలాగే హెచ్.ఐ.వి. ఎలా వస్తుంది, ఎలా రాదు, హెచ్. ఐ. వి సోకినవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కార్ కేవీ శ్రీరాములు, లెక్సర భాస్కరెడ్డి.మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఆడుదాం.. ఆంధ్ర క్రీడా కిట్లు పంపిణీ



అమడగూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులు ను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈనెల 15 నుంచి ఆడదాం ఆంధ్రా క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టిందని క్రీడా పోటీలకు అవసరమే క్రీడా కిట్లను మంగళ వారం స్థానిక ఎంపీడీ వో కార్యాలయ ఆవర ణంలో ఎంపిపి గజ్జల ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా క్రీడకిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి క్రీడలును ప్రోత్సహించాలని ఉద్దేశంతో గ్రామీణ స్థాయి నుంచి జిల్లాస్థాయి, రాష్ట్రస్థా యి వరకు క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. మండలంలో క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆయన గుర్తు చేశారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సహక బహుమతులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో మునెప్ప, ఈవో ఆర్ డి నసీమా, పంచాయతి కార్యదర్సులు చంద్ర, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ముదిగుబ్బ మండలం సంకేపల్లి ఎంపీటీసీ ఓబుల మ్మకు చికిత్స నిమిత్తం మంగళవారం ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ ఆర్థిక సాయం అందజేశారు. తీవ్ర అనారోగ్యానికి గురి అయిన సంకేపల్లి ఎంపీటీసీ సభ్యులు ఓబులమ్మ గత కొన్ని రోజులుగా అనంతపు రంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమా చారం తెలుసుకున్న ఆదినారాయణ యాదవ్ ఆమెను పరామర్శించి వైద్య చికిత్స నిమిత్తం రూ. 20 వేలు కుటుంబ సభ్యులకు అందజే శారు. వ్యాధి నివార ణకు ప్రభుత్వం అందించే సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# దిగువపల్లిలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దిగువపల్లి గ్రామంలో మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ మంత్రి, పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ.. గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. తెలుగు దేశం రాష్ట్ర బిసి సంఘం నాయకులు అంజినప్ప తెలిపారు. ఈ సందర్భంగా కరప త్రాలతో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తులో తెలుగుదేశం అందించే సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బడు గు బలహీన వర్గాల వారికి తెలుగుదే శం తోనే అభివృద్ధి సాధ్య మని, అందుకు చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదే శాన్ని ఆదరించి గెలిపిం చుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు ప్రసాద్, కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.



# ప్రపంచ నేల దినోత్సవం

**తనకల్లు, మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలోని స్థానిక తనకల్లు-1 రైతు భరోసా కేంద్రం నందు మంగళవారం ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ మాట్లాడుతూ మానవాళికి ప్రకృతి ప్రసాదించిన సహజ వనరుల్లో నేల ఒకటి.నేల ఎన్నో రకాల సూక్ష్మ జీవులకు ఆవాసాన్ని కల్పిస్తుంది. కానీ ప్రస్తుతం పెరుగుతున్నా జనా భాకు తరుగుతున్న సహజ వనరులతో సరిపడా ఆహారాన్ని ఉత్పత్తి చేసే క్రమంలో విచక్షణ రహితంగా చేపడుతున్న రసా యనిక యాజమాన్య పద్ధతుల వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిం టోంది. దీని వల్ల చాలా మంది పోషక లోపం వల్ల బాధపడు తున్నా రు. కనుక ప్రతి రైతు నేల సంరక్షణకు సంబం ధించిన విషయాలపై అవగాహన ఏర్పరు చుకుని నేల ఆరో గ్యాన్ని సంరక్షించు కుంటే నేలతో పాటు మనిషి ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. నేల అనేక పోషకాలను నిలయం, రసాయనిక



ఎరువులు విపరీతంగా వాడడం వలన నేల కాలుష్యం అవుతోంది, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడడం వలనతక్కువ ఖర్చు అధిక దిగుబడిని పొంద వచ్చు అని తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ ,గ్రామ పట్టు పరిశ్రమ శాఖ సహాయకులు మహేష్, ఎం.పీ.ఈ.వోలు,ఆర్ బి కే సిబ్బంది, రైతు సంఘం నాయకులు శివన్న, రమణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేవతా ఉత్సవాల్లో జిబి బ్రదర్స్



గుడిబండ, మేజర్ న్యూస్ : మండలంలోని యస్ఆర్ హట్టి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గొర్లతి మారెమ్మ దేవతా ఉత్సవంలో గుడిబండ మండల నాయకులు జిబి బ్రదర్స్ గా పేరు గాంచిన ముగ్గురు అన్నదమ్ములు జిబి సుధాకర్, జిబి శివకుమార్, జిబి కరుణాకర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హారతులతో ఘనంగా స్వాగతం పలికి పెద్ద ఎత్తున ముగ్గురిని సన్మానించారు. అనంతరం మారెమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి బంధుమిత్రులకు విందు భోజనాలు ఏర్పాటు చేసారు, “30 ఏళ్ల సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కరుణాకర్ గౌడ్ “ ఈ మారెమ్మ దేవతా ఉత్సవం వివిధ కారణాల వల్ల గత ముప్పై సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండగా గుడిబండ సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ప్రత్యేక చొరవ తొ సమస్య పరిస్కారమైంది.దీంతో గ్రామస్థులం దరు సంతోషంగా ఉత్సవం జరుపుకొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అశ్వత్, సీనియర్ జర్నలిస్ట్ బి హెచ్ రాయుడు, మాజీ సర్పంచ్ ఈరలక్కప్ప, గుడ్డదాహల్లి నాగరాజు, యాదవ సంగం నాయకులు కుమార్, ఈరన్న, రంగదామప్ప, పాతలింగప్ప,నాగ్రి, చిత్రశేఖర్, డీలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన అవగాహన సదస్సు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :
రాష్ట్ర ప్రభుత్వం ఆదే శాల మేరకు కుల గణన సర్వే చేపట్టాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే ఎలా చేపట్టాలన్న దానిపై వీఆర్వోలు, ఇతర అధికారులతో మంగళవారం ఎంపీడీవో శకుంతల సమావేశం నిర్వహిం చారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో కులాల వారీగా కుల వారీగా ఎంత జనాభా ఉన్నార న్నది నమోదు చేయా లని సూచించారు. నమోదు చేసే సమయంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలని ఆదేశిం చారు. అంతే కాకుండా గ్రామాల్లో ప్రజాప్రతి నిధుల సహకారం సైతం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇచ్చిన గడువులోగా సమాచారంను సేకరిం చి అందజేయాలని ఆదేశించారు. ఏవైనా వెంటనే ఇతర అధికారులకు సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో వీఆర్వోలతోపాటు పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పులమతి గ్రామ సచివాలయం నందు మంగళవారం సాయంత్రం వై ఏపి నీడ్ జగన్ కార్యక్రమంను అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, వాటికి ఖర్చు చేసిన నిధుల డిస్ప్లే బోర్డును గ్రామ సర్పంచ్ అశ్వర్థ నారాయణ ఆవిష్కరించారు. అనంతరం జగనన్నే మా నమ్మకం నినాదా నంతో గ్రామ సచివాలయంలో ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయం సిబ్బంది. గృహసారధులు, వలంటీర్లుతో సమావేశం నిర్వహించారు. నవరత్నాల ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు నాగజ్యోతి, మండల కన్వీనర్ నారాయణ స్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రబాకర్, స్థానిక నాయకులు జే కే ప్రభాకర్, కరియప్ప, హనుమంతప్ప, అల్లాబకాష్, షఫీవుల్లా పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల దోపిడిపై చర్యలు చేపట్టాలి..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :



వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ కనీస వచతై అర్హతలు లేవని వీటిపై అనేక సార్లు ఫిర్యాదులు చేసిన విద్యాశాఖ అధికారులు పట్టించు కోలేదని ఏబీవీపీ నాయకులు ఏబీవీపీ ఆసాది ప్రతాప్ పేర్కొన్నారు. అధికారులకు విద్యపై విద్యార్థులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో నిబంధనలకు విరుద్ధం గా నడుపు తున్న పాఠశాలల ఉదాహర ణ అంటూ వాపో యారు. సెలవు దినాలలో తరగతి నిర్వహిస్తున్న పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. క్రమంలో ఏబీవీపీ నాయకులు వాసుదేవ, హిమగిరి, అఖిలేష్, పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతి ఆత్మహత్యే..

## - నిర్ధారించిన ఎంక్వైరీ ఆఫీసర్ డిఎస్పి ఆంతోనప్ప

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :
నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఇటీవల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థిని మృతి చెందిన సంఘటనకు సంబంధించి ఆత్మహత్య కారణమని దిశా డి.ఎస్.పి ఆంతోనప్ప వెల్లడించారు. నగరం లోని డిఎస్పి కార్యాలయంలో మంగళవారం రాత్రి మీడియా సమావేశాన్ని అనంతపురం డిఎస్పి ప్రసాద్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటు విద్యాశాఖకు చెందిన అధికారుల నేతృత్వంలో బృందంగా ఏర్పడి వారి కుటుంబ సభ్యులతో, తోటి విద్యార్థినులతో మాట్లాడడం జరిగిందని ఆయన తెలిపారు. ఆమె మృతికి భవిష్యత్తుపై ఆమె ఆలోచనల నేపథ్యంలో మనస్థాపనతో ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించినట్లు ఆయన తెలియజేశారు.

# నేర ప్రవృత్తి విడనాడితే అభివృద్ధి తథ్యం : ఎస్పీ

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :**

జిల్లా పోలీసుశాఖ, ఆర్డీటీ , కొందరు దాతల సహకారంతో షికారీ కాలనీలో విద్య, వైద్యం, ఆరోగ్యం మెరుగుద లకు ఈరోజు పలు కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, ఆర్డీటి మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కాలనీకు చెందిన 80 మంది పిల్లలకు సోప్స్, బ్రష్ ఫేస్టు, బట్టల సోపులు, ఆయిల్ కల్గిన కిట్లను జిల్లా పోలీసుశాఖ తరుపున అందజేశారు. ఆర్డీటీ వారు బత్తలపల్లి డాక్టర్లచే మెడికల్ క్యాంపు నిర్వహించి కాలనీ వాసులకు బి.పి, షుగర్, తదితర నార్మల్ పరీక్షలు చేయించారు. జబ్బులున్న వారిని గుర్తించి తదుపరి ట్రీట్మెంట్ కోసం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి రావాలని సూచించారు. దాతల సహకారంతో 135 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జత దుస్తులు, స్వెట్టర్లు అందజేశారు. కాలనీ వాసుల్లో మగ వారికి షర్టు, లుంగీ... ఆడవారికి చీరలు పంపిణీ చేశారు. రాప్తాడు మండలం గొల్లపల్లి సమీపంలోని మాంటిస్సోరి ఫౌండర్ భరత్ తన వంతుగా కాలనీ విద్యార్థులకు 2 కంప్యూటర్లు,1 ప్రొజెక్టర్ అందజేశారు. కాలనీలో కంటి జబ్బులతో బాధపడుతున్న వారికి అవసరమైన ఆపరేషన్లు మీనాక్షమ్మ ఐ చారిటబుల్ ట్రస్టు తరుపున చేయిస్తామని ఆ సంస్థ నిర్వాహకుడు రమణ హామీ ఇచ్చారు. అనంతరం... రాప్తాడు ఎస్పీ సంఘం వారు కాలనీలోని 20 కుటుంబాలకు 6





నెలల సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. అనంతపురం జిల్లాకు ఆర్డీటీ వరమని పేర్కొంటూ వివిధ ఆర్డీటీ సేవలను జిల్లా ఎస్పీ ఈసందర్భంగా గుర్తు చేశారు. షికారి పిల్లలకు ఏదైనా విద్య, తదితరాల అభివృద్ధి సహకారం కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ధరణీ కేఫ్ నిర్వాహకుడు కిరణ్ గతంలో రౌడీషీటర్ అయినప్పటికీ అతనిలో పరివర్తన రావడం... తన పిల్లలను బాగా చదివించడం... ఇతరులకు ఉపయోగపడటం అభినందనీయమని పేర్కొంటూ అతనిపై ఉన్న రౌడీషీట్ ను తొలగిస్తున్నా మన్నారు. ఇతనిని స్ఫూర్తిగా తీసుకుని నేరబాట విడనాడితే అభివృద్ధి తథ్యమన్నారు. ఈసందర్భంగా ఆర్డీటి మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ శ్రీమతి విశాల ఫెర్రర్ మాట్లాడుతూ... షికారీ కాలనీ వాసు లు, వారి పిల్లల అభివృద్ధికి తమతో పాతు తోడ్పడు తున్న దాతలకు అభినందనలు తెలియజేశారు. సమిష్టిగా తోడ్పడితేనే అభివృద్ధి సాధ్యమవుతుం దన్నారు. ఫాదర్ ఫెర్రర్ గారి ఆశయం ఇదే... ఆయనను స్ఫూర్తిగా చేసుకుని సామాజిక సేవలో పునీతులవుదామన్నారు. కాలనీలో ఉన్న డ్రాప్ అవుట్స్ ను తిరిగి పాఠశాలలకు పంపండి. సహకారం అందిస్తామన్నారు. పరిశుభ్రత ముఖ్యమని... ఇళ్లు లెని కాలనీ వాసులకు ప్రభుత్వ స్థలం ఉంటే ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, ఆర్డీటీ డైరెక్టర్లు రాజశేఖర్ రెడ్డి, రఫీ, ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప, డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథచౌదరి, దాతలు... తాడిపత్రి రవి ప్రకాష్, బాబ్జాన్, భరత్, రమణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


## రైళ్ల రద్దు కారణంగా

# పుట్టపర్తికి అదనపు బస్సులు

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ నుంచి నడిచే రైళు రద్దు కారణంగా పుట్టపర్తి, ధర్మవరం నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం అదన బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ తెలిపారు. మంగళవారం ప్రజా రవాణా కార్యాలయంలో జిల్లాలోని డిపో మేనేజర్లు ట్రాఫిక్కు గ్యారేజ్ సూపర్వైజర్లు తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తచెరువు సమీపంలోని టన్నెల్ పనులు జరుగుతున్నందున పుట్టపర్తి మీదుగా వెళ్లే అన్ని రైళ్ళను డిసెంబర్ 8 నుంచి ఫిబ్రవరి 7 వరకు పూర్తిగా రద్దు రైల్వే శాఖ అధికారులు తెలిపారు అన్నారు. అందుకుగాను ఉద్యోగస్తులకు ప్రయాణికుల సౌకర్యం కోసం ధర్మవరం, అనంతపురం, పుట్టపర్తికి వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా అదనపు బస్సులను ఏర్పాటు చేసుకున్నట్లు సమావేశంలో తెలిపారు. అంతేకాకుండా ధర్మవరం రైల్వే స్టేషన్ నుంచి పుట్టపర్తికి రావడానికి అలాగే పుట్టపర్తి నుంచి ధర్మవరం వెళ్లడానికి మొత్తం



25 బస్సులను అదనంగా అదనంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే 16 రైళ్ళను నిలిపివేస్తారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అనంతపురం ధర్మవరం వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా డిపో మేనేజర్లు సమయపాలన పాటిస్తూ బస్సులను నడపాలని ఆయన ఆదేశించారు. పుట్టపర్తి నుంచి ధర్మవరం మీదుగా అదరపు బస్సులు నడపడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని డిపో మేనేజర్లు గ్యారేజీ ట్రాఫిక్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నేడు కుందుర్పిలో

# జగనన్నకు చెబుదాం

### - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఈనెల 6వ తేదీన కుందుర్పిలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతివారంలో బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా కుందుర్పి మండల ప్రజల కోసం డిసెంబర్ 6వ తేదీన బుధవారం కుందుర్పి మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుందుర్పి మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో బుధవారం ఉదయం 09:30 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటా రన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని కుందుర్పి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# బియ్యం బండిపై ప్రధానమంత్రి స్టిక్కర్ ఉండాలి

### - జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు రవితేజ రెడ్డి

లేపాక్షి మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ఇస్తున్నటువంటి ఉచిత బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా ప్రచారం చేస్తూ, బియ్యం సరఫరా చేస్తున్నటువంటి వాహనాలపై రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని వైసిపి స్టికర్ వేసుకొని ప్రచారం చేస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బియ్యం సరఫరా చేస్తున్నటువంటి వాహనాలపైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్టిక్కర్ కూడా అతికించాలని తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం ప్రధానమంత్రి ఫోటోను వెయ్యకపోవడంతో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కార్యకర్తలు సొంత డబ్బులతో ప్రతి వాహనం పైన నరేంద్ర మోడీ స్టిక్కర్ను అతికించడం జరిగింది అందులో భాగంగా లేపాక్షిలో ఉన్నటువంటి వాహనం మీద నరేంద్ర మోడీ స్టిక్కర్ను అతికించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువ మోర్చా అధ్యక్షులు రవితేజ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి వాహనం పైన ఇదేవిధంగా స్టిక్కర్లు అంటించడం జరుగుతుంది. ఈ స్టిక్కర్లను తొలగించిన, డ్యామేజ్ చేసినా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి పార్టీ తరఫున ఎక్కడకక్కడ ధర్నా కార్యక్రమాలు చేపట్టి వాహనం పైనున్న ముఖ్యమంత్రి ఫోటో కూడా తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కేవెల్ బద్రి, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్త, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు నీరు గంటి ఆంజనేయులు , నాయకులు ఈశ్వర్ ,నాగరాజు, శంకర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న

# హీరాపురం ఫయాజ్ బాష

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడపత్రి పట్టణంలోని బండ మజ్జిద్ దగ్గర ఉన్న జెండా కట్ట నందు ఘనంగా ముస్లింలు గ్యార్మి వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు. ముస్లింలు ఆహ్వానం మేరకు ఫయాజ్ భాష ట్రస్ట్ చైర్మన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ నాయకుడు హీరాపురం ఫయాజ్ భాష గార్మి వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



# వికలాంగులకోసం ఆర్డీటి సేవలు మరువలేనివి

గుడిబండ, మేజర్ న్యూస్ : జిల్లాలో వికలాంగులను ఆదుకోవడం లో ఆర్డీటి సేవలు మరువలేనివని గుడిబండ సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు గుడిబండలో మంగళవారం ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వికలాంగుల్లో కూడా ప్రతిభ, నైపుణ్యం ఉన్నాయని ధైర్యంగా అడుగు ముందుకేసి అభివృద్ధి చెందాలని పలు సూచనలు సలహాలు అందించారు. వికలాంగుల ప్రతినిధులు తమకు సమావేశాలు జరుపుకోడానికి ఇతరత్రా వ్యవహారాలు జరుపకోడానికి ఒక భవనం లేదని భవనం నిర్మించుకోడానికి స్థలం కేటాయించాలని కోరగా స్పందించిన సర్పంచ్ కరుణాకర్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ రాంబుపలిరెడ్డి లు తప్పకుండ గుడిబండ లో స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్డీటి సంస్థ రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున ఎస్టీయల్ అనసూయమ్మ, ఏటియల్ సావిత్రి సీనియర్ జర్నలిస్ట్ బి హెచ్ రాయుడు,ఆర్గనైజర్లు రామాంజనేయులు, శ్రీరాములు, సురేష్, వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సౌభాగ్యమ్మ, తిప్పేస్వామి, ఈరామారప్ప, యంజారప్ప, గుడిబండ దళిత నాయకుడు ఈ శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లానంతటిని కరువు మండలాలుగా చేర్చాలి

-రైతుకు అదనంగా రూ.35000
అంత నష్టం అందించాలి
-ఇసుకను తరలించడానికి
ఎడ్లబండ్లకు అనుమతించాలి
-ఇసుకను అడ్డుకుంటున్న
పోతుల నాగేపల్లి అగ్రవర్ణాల ఆగడాలు అరి కట్టాలి
-రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన
-ధర్మవరం ఆర్డిఓ కి వినతి



**ధర్మవరం మేజర్ న్యూస్.** సత్యసాయి జిల్లా నంతటిని కరువు జిల్లాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని అదేవిధంగా పోతులనాగపల్లి అగ్రవర్ణాల నుంచి ఇసుక బండ్ల యజమానులకు రక్షణ కల్పించాలని సిపిఎం అనుబంధ సంస్థ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. రైతులు కర్షకులు ఇసుక తోలుకొని జీవనం సాగించే ఎడ్లబండ్ల యజమానులకు అండగా మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎడ్ల బండ్లు తో ధర్మవరం పట్టణంలో ర్యాలీ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. ఈ ర్యాలీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నుంచి ప్రారంభమై కదిరి గేటు చౌడమ్మ గుడి గాంధీనగర్ ఎన్టీఆర్ సర్కిల్ కళా జ్యోతి సర్కిల్ కాలేజ్ సర్కిల్ మీదుగా సాగింది. మూడు కిలోమీటర్ల మేర ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. దాదాపు 100 ఎడ్ల బండ్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు కర్షకులు పట్ల ఉదాసీన వైఖరి విలంబిస్తోందని విమర్శించారు. 32 మండలాలు ఉండగా అందులో 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి మిగిలిన 11 మండలాలను చేర్చకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం అని చెప్పుకునే జగన్ రైతులను నట్టేట ముంచారన్నారు. ప్రభుత్వం రైతుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం వల్ల రైతులు అప్పులపాలై వ్యవసాయాన్ని కొనసాగించలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. 21 జిల్లాలు కరువు మండలాలుగా ప్రకటించిన అందులో కూడా పూర్తిస్థాయిలో పరిహారం అందించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రైతులు పంట సాగు చేసిన వర్షాభావం వల్ల పంటలను నిట్ట నిలువునా ఎండ పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు కోల్పోయిన పంట పరిహారం కింద ప్రతి రైతుకు ఎకరాకు రూ. 35000 చెల్లించాలనీ, అదేవిధంగా సాగు చేసే పంట కింద ఎకరాకు మరో 25 వేల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే భవిష్యత్తులో తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయంలో పెట్టుబడి పెట్టి అప్పుల పాలైన కొందరు రైతులు భూములు అమ్ముకొని చివరికి ఎడ్లబండ్ల ద్వారా ఇసుకను తరలించి సొమ్ము చేసుకునే పరిస్థితి ఇక్కడ నెలకొందన్నారు. పట్టణానికి చెందిన బండి ఎద్దుల యజమానులు పట్టణానికి సమీపంలో ఉన్న పోతుల నాగేపల్లి వద్ద గల చిత్రావతిలోకి వెళ్లి ఇసుకను బండ్ల ద్వారా తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు. గ్రామానికి చెందిన అగ్రవర్ణాలకు చెందిన కొందరు రెడ్లు ఎద్దుల బండ్ల యజమానులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఉంది కదా అని నిరుపేదలైన ఎద్దుల బండి యజమానులపై దాడులు చేస్తే సహించే ప్రసక్తి ఉండదన్నారు. ఇప్పటికైనా అగ్రవర్ణాలు ఎద్దుల బండ్ల యజమానులకు సహకరించాలని ఆయన కోరారు. ప్రకృతిలో లభించే ఇసుకపై పెత్తనం కొనసాగించడానికిప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో ఎద్దుల బండ్ల యజమానులే గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొత్తపేట మారుతి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ హెచ్ భాష, పట్టణ కార్యదర్శి నామాల నాగార్జున, సిఐటియు మండల అధ్యక్షులు ఆది నారాయణ, ప్రధాన కార్యదర్శి హయూఫ్ ఖాన్, సిపిఎం పార్టీ నాయకులు వెంకటస్వామి, రైతులు శ్రీనివాస్ రెడ్డి, అంజి, రవి, వెంకటేష్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సెట్టిపి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా శాఖలు ఇచ్చిన పిలుపు మేరకు ధర్మవరం యుటిఎఫ్ పట్టణ శాఖ అధ్వర్యంలో దశల వారీ పోరాట కార్యాచరణలో భాగంగా మంగళవారం సాయంత్రం ధర్మవరం మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జరిగిన నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి హాజరై, అనంతరం వారు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని, మునిసిపల్ టీచర్స్ కు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, మెడికల్ రీయింబర్స్మెంట్ సమస్యలను పరిష్కరించాలని, నూతనంగా అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యయులుతో సహా, అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, మునిసిపల్ పాఠశాలల్లో బోధనేతర సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మునిసిపల్ పాఠశాల భవనాలకు వెంటనే కరెంట్ బిల్లులను చెల్లించాలని, అనంతరం డిమాండ్లతో కూడిన మెమొరాండం ను ఎంఈఓ-1 రాజేశ్వరి దేవికు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పట్టణ అధ్యక్షులు జింకా హరికృష్ణ , ప్రధాన కార్యదర్శి పోసా సాయి గణేష్, నాయకులు లక్ష్మయ్య, రాం ప్రసాద్ , సత్యసాయి జిల్లా మునిసిపల్ సబ్ కమిటీ కన్వీనర్ బిల్లే రామాంజినేయులు, బాలగొండ్ల ఆంజనేయులు, హెచ్. రామాంజినేయులు, మేరీవర కుమారి, నాగేంద్రమ్మ, లతాదేవి, ఆదిశేషు, హనుమంతు, ఆంజనేయులు, జనార్ధన్, గోపాల్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి, కృష్ణతేజ, కృష్ణ కిషోర్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

- తపాలా శాఖ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణయ్య యాదవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప కేంద్ర సంఘాల పిలుపు మేరకు ఈ నెల 7వ తారీకు నుండి వేతన కమిటీలో అమలు కాని అంశాలపై ఇప్పటికే మూడంచెల పోగ్రాములు పూర్తి చేశామని, తపాల శాఖ ఉన్నతాధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఇందుకు నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని తపాలా శాఖ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తపాల శాఖ ఉద్యోగులు ఈ నెల 12 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నిరవధిక సమ్మె డిమాండ్లను సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలి, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్స్ చేసిన బంచింగ్ అమలు చేయాలి, రెగ్యులర్ జిడిఎస్ లు సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ తో సంబంధం లేకుండా సబ్ స్టీ ట్యూట్ ను అనుమతించాలి 7వ వేతన కమిటీలు అమలు కానీ అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నిరవధిక సమ్మె కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్లా నాయక్, జయరాములు, శివానంద, అంజలి, శ్వేత, కార్తీక్, ఆనంద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను విశాఖ తరలించడం చట్ట విరుద్ధం

-రాజధాని అమరావతిలో పెట్టాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కోర్టు తీర్పులను లెక్కచేయకుండా దొడ్డి దారిలో ప్రభుత్వ కార్యాలయంలో విశాఖకు తరలించడం చట్ట విరుద్ధమని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ మాట్లాడుతూ రాజధాని అమరావతి నుండి ప్రభుత్వ కార్యాలయలను విశాఖకు తరలించడాన్ని న్యాయస్థానాలే అడ్డుకోవాలని 2015 నవంబర్ 22న అమరావతి రాజధాని కి శంకుస్థాపన జరిగిందని, స్వయానా ప్రధానమంత్రి హాజరై శంకుస్థాపన చేశారని పైగా అన్ని పార్టీలు అమరావతిలోనే రాజధాని ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సైతం అమరావతిలోనే రాజధాని ఉండాలని అంగీకరించాడని నా ఇల్లు కూడా అమరావతి లోనే ఉంటుందని అసెంబ్లీ సాక్షిగా చెప్పాడన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి మాటమార్చి మూడు రాజధానులు నినాదాన్ని తెరపైకి తెచ్చి అసలు ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేశాడని పైగా మూడు రాజధానులపై కూడా చిత్తశుద్ధి లేదని రాజధాని అమరావతి లోనే ఉండాలని భూములు ఇచ్చిన రైతులు న్యాయస్థానానికి పోగా న్యాయస్థానాలు కూడా అమరావతి లోనే రాజధాని ఉండాలని తీర్పునిచ్చినట్లు తెలిపారు. దానిపై ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోయిందని ప్రస్తుతం రాజధాని అంశం న్యాయస్థానం పరిధిలో ఉండగా ముఖ్యమంత్రి మాత్రం తెరవెనుక ఉత్తరాంధ్ర అభివృద్ధి అని అబద్ధాలు చెబుతూ రాజధానిని విశాఖకు తరలించడానికి పూనుకున్నాడని. అందువల్లనే విశాఖలోని ఋషికొండలో పర్యావరణ నిబంధనలు ఉల్లంగించి 450 కోట్ల రూపాయలతో అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమంత్రి ప్యాలెస్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి డిసెంబర్ 8, 9వ తారీకు నుండి నేను విశాఖపట్నం నుండి పరిపాలన కొనసాగిస్తానని బహిరంగ ప్రకటన కూడా ఇవ్వడం అందులో భాగమేనని అమరావతిలోని ప్రభుత్వ కార్యాలయాల ను విశాఖకు తరలిస్తున్న నేపథ్యంలోనే రాజ్యసభలో కూడా కేంద్ర ప్రభుత్వము అమరావతిలోనే రాజధాని ఉండాలని స్పష్టంగా ప్రకటించిందని అయినప్పటికీ వైయస్సార్ ప్రభుత్వము న్యాయస్థానం తీర్పులను కేంద్ర ప్రభుత్వం ప్రకటనల ను పెడచెవిని పెడుతూన్నారని రాష్ట్రంలోని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను తరలించడాన్ని వ్యతిరేకిస్తూ ఉన్నాయని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి గోవింద్ మాట్లాడుతూ అమరావతి రైతులు ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము వీటన్నిటిని లెక్కచేయకుండా, విశాఖలోనే రాజధాని అని ప్రకటనలు ఇస్తున్నారని కావున ఇలాంటి సందర్భంలో ప్రత్యక్షంగా సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వేణు, ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శ్యాంసుందర్, సతీష్ నాయక్, నరసింహ, పులికొండ, రమేష్, రాహుల్, సిపిఐ నాయకులు పుల్లయ్య, గురు సాయి హమాలి యూనియన్ నాయకులు క్లాప్ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## చలో ఢిల్లీ మాదిగల కురుక్షేత్ర మహాసంగ్రామానికి తరలిరండి

రొళ్ల, మేజర్ న్యూస్ : చలో ఢిల్లీ మాదిగల కురుక్షేత్రం మహా సంగ్రామానికి ఈనెల 13,14 వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి దండు వీరయ్య మాదిగ గారి ఆదేశాల మేరకు రొల్ల మండలం నుండి అధిక సంఖ్యాకులు తరలి రావాలని రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం శ్రీనివాస్ కరపత్రాన్ని విడుదల చేశారు.. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం రాగానే వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి మరలా హైదరాబాద్లో జరిగినటువంటి మీటింగ్లో మరల కమిటీ వేస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు ప్రస్తుతం ఏబిసిడి వర్గీకరణ పార్లమెంట్ పరిధిలో ఉంది అని ఈ సందర్భంగా తెలియజేశారు పార్లమెంట్లో ఉన్నటువంటి వర్గీకరణను మరలా కమిటీ వేస్తానని చెప్పడం ఎంతో బాధాకరం మాదిగల ఓట్లు వేయించుకుని ఉన్నత పదవులు అనుభవిస్తూ ఏబిసిడి వర్గీకరణను చేయకుండా నిర్లక్ష్యం చేయడం మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ ఈ పార్లమెంట్ సమావేశాల్లో తప్పకుండా ఏబిసిడి వర్గీకరణ చేయాలని మా యొక్క డిమాండ్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి నాయకులు మోతీ రామ్ నాయక్, నాయకులు పిల్లిగుండ్ల రాజా, రవి, ఏటి స్వామి, తదితర నాయకులు

## ఎంహెచ్‌పిఎస్ రాయలసీమ మహాసభలను జయప్రదం చేయండి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఈనెల 24న జిల్లా కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్లో నిర్వహించనున్న మాదిగ హక్కుల పోరాట సమితి (ఎంహెచ్ పిఎస్) రాయలసీమ స్థాయి మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబిలేసు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఎంహెచ్ పిస్ కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా పసలూరి ఓబిలేసు మాట్లాడుతూ 24న మహాసభ సందర్భంగా ప్రారంభానికి ముందు ఆర్ట్స్ కాలేజి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో ర్యాలీ నిర్వహించనున్నామన్నారు. సభలో డప్పు కళాకారులు, చర్మ కారుల పింఛన్ సాధన ఉద్యమకారులకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ నాయకులు వెంగళ ఆదినారాయణ, జిసి వెంకటేశులు, మదిగుబ్బ ఓబుళప్ప, మంత్రి రామాంజనేయులు, జిమ్ము కుళ్లాయప్ప, రామలింగ, వరప్రసాద్ పాల్గొన్నారు.

## దౌర్జన్యాలు, బెదిరింపులతో ప్రజలు విసిగిపోయారు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదురి ప్రకాష్‌రెడ్డి,అతని సోదరులు, ఆ పార్టీ నాయకులు, అనుచరులు దౌర్జన్యాలు, బెదిరింపులు, భూకబ్జాలతో ప్రజలు విసిగిపోయారని ఆత్మకూరు టిడిపి మండల నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండి పరశురాం మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబానికి సామాజిక సాధికారత జరిగిందా ప్రజలకు జరగలేదన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటూ వందల కోట్ల రూపాయిలు సంపాదించుకున్నారని ధ్వజమెత్తారు. టిడిపి హయంలో నియోజకవర్గంలో పలు గ్రామాలల్లో పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను సైతం రద్దు చేసిన ఘనత ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో పరిటాల సునీతమ్మ గెలుపుతోనే ప్రజలకు సామాజిక సాధికారత సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాజా రమేష్,ఆత్మకూరు మండలం తెలుగు అధ్యక్షుడు అంకే ఆనందు ,గోరిదిండ్ల మాజీ డీలర్ బాల నాయక్,గోరిదిండ్ల మాజీ ఎంపీటీసీ రాము, డీకే తాండ శ్రీరాములు, చంద్ ,రాయుడు నాగేంద్ర పాల్గొన్నారు.



## సర్వజన ఆసుపత్రిలో ఆధార్ ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలి

**- ఎమ్మార్పీఎస్ నాయకులు సామ్రాట్ కేబి మధు డిమాండ్**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నడి బొడ్డున ఉన్న సర్వజన హాస్పిటల్లో పెద ప్రజలు చికిత్స చేయించు కోవడానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆధార్‌కు ఓటిపి చెబితేనే ఓపి ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సామ్రాట్ కేబి మధు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వైద్యుల వద్దకు ప్రజలు వెళ్లాలంటే ఓపి చీటి తీసుకుని వెళ్లేవారని, ప్రస్తుతం అవుట్ పేసెంట్లు ఓపి తీసుకోవాలంటే ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్ ఇచ్చిన తరువాత ఆప్లోడ్ చేస్తే ఓటీపీ వస్తేనే ఓపి టికెట్ ఇచ్చేవిదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ విధమైన చర్యలు వెంటనే విరమించ్చుకోవాలని డిమాండ్ చేవారు. సెల్ ఫోన్ లేనివారికి ఓటీపీ ఎలావస్తుంది అలాంటి వారి ఆరోగ్య పరిస్థితి ఏంటి అనే అంశాలపై హాస్పెటల్ సూపరిటిండెంట్‌తో చర్చించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం కూడా అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఓ. పెద్దన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రేకులకుంట రామాంజి, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు స్వతంత్ర కుమారి, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు సొరప్ప మీడియా ఇంచార్జ్ ఈశ్వరయ్య,సుదర్శన్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## పీసీగిరి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఢిష్యుం.. ఢిష్యుం..

- భావి భారత విద్యార్థులకు ఏమి సంకేతం?
- దాతల సహకారం ఉన్నా, ఎప్పుడూ వివాదమే!
- ఉన్నతాదికారులూ చర్యలు తీసుకోరూ!




**గుడిబండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ఎవరు ఏం అనుకొంటే మాకేం అన్న రీతిలో విద్యార్థుల ఎదురుగానే కొట్టుకొని సభ్య సమాజం తలదించుకొనేలా చేసిన సంఘటన ఇది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే గుడిబండ మండలం లోని పీసీగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఇద్దరు ఉపాధ్యాయులు కొట్టుకొన్నారు. ఇక్కడ పని చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలి అసమర్ధతతను ఆసరాగా చేసుకొని ఓ బాషోపాధ్యాయుడు పాఠశాలలో అన్నీ తానై అందరూ నా మాటే వినాలని బిల్డప్ ఇస్తూ పెత్తనం చెలయించేవాడు. గత ఐదారు రోజులుగా ప్రధానోపాధ్యాయురాలు సెలవులో వెళ్లారు. దీంతో సదరు బిల్డప్ ఉపాధ్యాయుడు అటెండెన్స్ రిజిస్టర్ తన వద్దే ఉంచుకొని ఉపాధ్యాయులపై ఇష్టానుసారం పెత్తనం చెలాయించడానికి ప్రయిత్నించాడు. అటెండెన్స్ లో సంతకాలు కూడా చేయని పరిస్థితి. దీంతో ఓ సీనియర్ ఉపాధ్యాయుడు ఈ పెత్తనాన్ని ప్రశ్నించాడు. దీంతో నన్నే ప్రశ్నిస్తావా అంటూ ఒక్కసారిగా చేయి చేసుకొన్నాడు. దీంతో ఇరువురు ఒకరికొకరు భూతులు తిట్టుకొంటూ కొట్టుకొన్నారు. అనంతరం ఇద్దరు ఉపాధ్యాయులు గుడిబండ లోని యం ఈ ఓ కు పిర్యాదు చేశారు. యం ఈ ఓ పాఠశాలకు వెళ్లి జరిగిన సంఘటనపై విచారణ చేయగా బిల్డప్ ఉపాధ్యాయుడిదే తప్పు అని తేలినట్లు తెలిసింది. యం ఈ ఓ మందలించి వచ్చారు. అయితే గతంలో కూడా సదరు ఉపాధ్యాయునిపై పలు ఆరోపణలు ఉన్నాయి. ఈ గ్రామానికే చెంది బెంగళూరు లో స్థిరపడ్డ ప్రముఖ పారిశ్రామిక వేత్త జయరామిరెడ్డి ఈ ఉన్నత పాఠశాల అభివృద్ధి కి లక్షలాది రూపాయలు విరాళాలు అందించి ప్రోత్సహిస్తుంటే ఇలాంటి ఒకరిద్దరు (గతంలో ఒకాయన )నిర్వాకం వల్ల సహాయం చేయడానికి కూడా ముందుకు రానటువంటి పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి సమాజానికే ఆదర్శంగా నిలవాల్సిన ఉపాధ్యాయులు ఈ విదంగా సమాజంలో తల దించుకొనే పనులు చేయడం ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం, . అవసరమైతే ప్రజలు తల్లిదండ్రులు తగు రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో వీరి ప్రవర్తన వల్ల తమ పిల్లలు నష్ట పోతారనే విషయం కూడా గుర్తెరిగితే మంచిది. ఇప్పటికయినా జిల్లా స్థాయి అధికారులు జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అంగన్వాడి సమ్మెకు టిడిపి మద్దతు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :అంగన్వాడీలు తలపెట్టిన సమ్మెకు తెదేపా మద్దతు ఉంటుందని అనంతపురం మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయానికి పలువురు అంగన్వాడీ మహిళలు హాజరై డిసెంబర్ 8న నిర్వహించే సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ అంగన్వాడి సమ్మెకు తెదేపా సంపూర్ణ మద్దతిస్తామని, అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వేతనం పెంచాలని, పని ఒత్తిడి తగ్గించాలని వారి న్యాయపరమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, పావురాల శేఖర్, కృష్ణవేణి, పాల్గొన్నారు.

## నిరుద్యగ యువతకు శిక్షణ ఉద్యోగ అవకాశాలు

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : నిరుద్యోగ యువతకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప నందు ట్యాలీ కోర్సులో శిక్షణ, ఉద్యోగములు కల్పిస్తున్నట్లు ఉన్నతి ఫౌండేషన్ అడ్మిషన్స్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ తెలిపారు. ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్యాలీ కోర్సు నందు నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ మరియు 100% ఉద్యోగ అవకాశము కల్పిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు 10 వ తరగతి పాస్/ఫెయిల్, డిప్లొమా పాస్/ఫెయిల్, డిగ్రీ పాస్/ఫెయిల్, అభ్యర్థులు 18 ఏళ్ల నుంచి 26 ఏళ్ల లోపు ఉండాలన్నారు. శిక్షణ సమయంలో భోజనము, వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ సమయంలో వారికి ట్యాలి, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్ నందు అత్యుత్తమ శిక్షణ ఉచితముగా ఇవ్వబడును. నిరుద్యోగ యువత ఈ అవకాశమును ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది.

## మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి..

కదిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా శాఖలు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం పట్టణ శాఖ అధ్వర్యంలో దశల వారీ పోరాట కార్యాచరణలో భాగం గా స్థానిక ఎంఆర్సి కార్యాలయ ఆవర ణలో నిరసన కార్యక్ర మం చేపట్టారు. జిల్లా కోశాధికారి డి శ్రీనివా సులు, జిల్లా కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి హాజరై వారు మాట్లా డుతూ మునిసిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాలని, మునిసిపల్ టీచర్స్ కు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, మెడికల్ రీయింబర్స్మెంట్ సమ స్యలను పరిష్కరిం చాలని , నూతనంగా అప్ గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్య యులు సహా అవసరమైన ఉపాధ్యాయ పోస్టు లను మంజూరు చేయాలని, మునిసిపల్ పాఠశాల భవనాలకు వెంటనే కరెంట్ బిల్లులను చెల్లించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనుద్దీన్, మధు సూదన్, ఖాజా మోయుద్దిన్ ,ఫయాజ్, ఆసిఫ్, వెంగమ నాయుడు, పవన్, కిషోర్, మానస, పాల్గొన్నారు.





## కులాల సేకరణ కాకుండా

# ఆర్థిక పరిస్థితులపైనే సర్వే నిర్వహించాలి

### – రెడ్డి సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి

హిందూపురం మేజర్ న్యూస్:-హిందూపురం రూరల్ మండలం కార్యాలయం నందు సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా సమగ్ర కుల గణన చేయుటకు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి జేఏసీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గనన జరగడం వలన తమ సామాజిక వర్గానికి జరగబోయే నష్టాన్ని వివరించి, రెడ్డి కులంలో దాదాపుగా 80 శాతం మంది కులం గొప్పదైనప్పటికీ ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారని అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం అన్ని పథకాలలోనూ ఆదుకోవాలని పేర్కొన్నారు. కేవలం కులాల సేకరణ కాకుండా ఆర్థిక పరిస్థితులపైనే సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులకు తెలియజేశారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన సీఎం జగన్ రెడ్డి..

### – మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** తిట్లు, శాపనార్థాలే సామాజిక యాత్ర లక్షమా , సాధికార బస్సుయాత్రలో వైసీపీ నాయకులు బూతుపురాణం వినిపించి ప్రజలు అసహ్యించుకునేలా మాట్లాడారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం సాయంత్రం మందుబాబుల ముందు మాట్లాడిన వైకాపా మంత్రులు, ఇతర నాయకులు తనను, తమ అధినేత చంద్రబాబును పచ్చి బూతులు తిడుతూ ఊగిపోయారని ఎద్దేవా చేశారు. నాలుగున్న రేళ్లలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం, అభివృద్ధిని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి తరఫున మంత్రులు ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందుకొచ్చారని నిలదీశారు. చెప్పుకోవడానికి ఏమీ లేదు కాబట్టే తమను దూషించారన్నారు. అధికార పదవుల్లో ఉన్నవారు హుందాగా వ్యవహరించాలని ప్రజలు కోరుకుంటారన్న స్పృహ కూడా లేకుండా ఇష్టమొచ్చినట్లు నోరుపారేసుకున్నారని దుయ్యబట్టారు. తనను, చంద్రబాబును ఆడిపోసుకోవడానికే సభ పెట్టినట్లుందని కాలవ అభిప్రాయపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడిన పచ్చి బూతులు బ్రాందీ షాపుల వద్ద పచ్చి తాగుబోతులు సైతం ఉచ్చరించలేరన్నారు. ఓట్ల కోసం అలవికాని హామీలిచ్చి, అధికారంలోకొచ్చాక ప్రజలను గాలికొదిలేసిన నయవంచక ముఠాగా వైసీపీ నాయకులు మిగిలిపోయారన్నారు. అందువల్లే రాయదుర్గంలో సామాజిక యాత్రకు స్థానిక ప్రజల నుంచి స్పందన కరవైందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను చిత్తుగా ఓడించడానికి అన్నివర్గాల ప్రజలు ఇప్పటికే సంసిద్ధులై ఉన్నారని కాలవ స్పష్టం చేశారు.

# హజ్ యాత్రకు 20లోపు దరఖాస్తు చేసుకోండి

### – నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :



ముస్లింల అత్యంత పవిత్రమైన యాత్ర హజ్ యాత్రకు వెళ్లే వారు ఈనెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తెలిపారు. నగరంలోని ఆయన కార్యాలయంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైయస్సార్సీపి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బెగ్ లతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్ యాత్రకు సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తులను అందించాలని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లేవారు హజ్ కమిటీ వెబ్సైట్ ద్వారా తమ దరఖాస్తులను అందించాలని కోరారు. దరఖాస్తులకు సంబంధించి పూర్తి సమాచారాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. యాత్రికుల కోసం ప్రత్యేకంగా హజ్ సువిధ అనే మొబైల్ యాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో పూర్తి వివరాలను తెలుసుకోవాలన్నారు. యాత్రికుల పాస్పోర్టు వ్యాలిడిటీ 205 జనవరి 31 వరకు ఉన్న యాత్రికులు మాత్రమే అర్హులని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యాత్రికులకు ప్రత్యేకంగా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఆర్థిక సహకారంతో జిల్లా నుంచి వందల మంది హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. ఈ ఏడాది కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముస్లింల పై ప్రత్యేక చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద హృదయంతో ముస్లింలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.

# కేటాయించిన లక్ష్యాలను బ్యాంకర్లు ఖచ్చితంగా చేరుకోవాలి

### – జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద కేటాయించిన లక్ష్యాలను బ్యాంకర్లు ఖచ్చితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డిసిసి) మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్సి) సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పిఎంఈజిపి) కింద జిల్లాకు 246 యూనిట్లు మంజూరు చేయాలని లక్ష్యం కేటాయించగా, 306 యూనిట్లు మంజూరు చేయగా, ఇప్పటివరకు 181 యూనిట్లకు మాత్రమే రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్టాండప్ ఇండియా పథకానికి సంబంధించి లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీవర్స్ ముద్రా పథకం కింద 2023-24 ఏడాదికి సంబంధించి 1,180 మంది వీవర్స్ లకు రుణాలు మంజూరు చేయాలని లక్ష్యం కేటాయించగా, ఇప్పటివరకు 421 మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారని, మిగిలిన 851 దరఖాస్తులు బ్యాంకులలో పెండింగ్ ఉన్నాయని, వెంటనే దరఖాస్తులను పరిశీలన చేసి అర్హత కలిగిన వారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఈ) కింద 310 యూనిట్ల మంజూరు లక్ష్యంగా కేటాయించగా, ఇప్పటివరకు 88 యూనిట్లను మంజూరు చేయడం జరిగిందని, బ్యాంకుల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలన చేసి రుణాల మంజూరుకు కృషి చేయాలన్నారు. పీఎం ముద్రా పథకం కింద శిశు, కిశోర్, తరుణ్ రుణాలను గతేడాది కంటే ఈఏడాది తక్కువగా మంజూరు చేయడం జరిగిందని, ఈ ఏడాది కేటాయించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకోవాలన్నారు. ఏసిపి 2023-24 యాక్షన్ ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు 73.37 శాతం రుణాల పంపిణీ పూర్తికాగా, డిసెంబర్ నాటికి పూర్తి స్థాయిలో రుణాలను మంజూరు చేయాలన్నారు. సీసీఆర్సీ కార్డు కలిగిన రైతులకు రుణాల మంజూరును లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ఆయా పథకాల కింద అర్హత కలిగిన లబ్ధిదారులకు రుణాల మంజూరు కోసం అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కింద అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను బ్యాంకులకు సమర్పించాలని, అర్హత కలిగిన వారికి రుణాలను ఇవ్వాలన్నారు. దరఖాస్తులు అందిన వెంటనే పరిశీలన చేసి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలన చేయాలని, అర్హత ఉంటే ఖచ్చితంగా రుణాలు మంజూరు చేయాలని, బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం చేరుకోవాలన్నారు.



ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఆయా పథకాలను వర్తింప చేయడం కోసం లబ్ధిదారుల గుర్తింపునకు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పిఎంఈజీపి, స్టాండప్ ఇండియా పథకాల కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రుణాలను సకాలంలో మంజూరు చేయాలని డిఐఏ ప్రెసిడెంట్ గోపాల్ కోరారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్డిఎం ఎస్.అనిల్ కుమార్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యరాజ్, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మెప్మా పిడి విజయలక్ష్మి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, నాబార్డు ఎల్డిఎం అనురాధ, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ

### – గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బాబు రావాలి

### – జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :**తాడిపత్రి నియోజవర్గం పెద్దపప్పూరు మండల కేంద్రంలోని చిన్న ఎక్కలూరు గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ టిడిపి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలతో కలిసిగ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. టిడిపి మేనిఫెస్టోని అంశాలను ప్రజలకు వివరించడమే భవిష్యత్తుకు గ్యారెంటీ ముఖ్య ఉద్దేశ్యంగా. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రకటించిన వాగ్దానాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. తెలుగింటి ఆడపడుచులకు భరోసానిస్తూ మహాశక్తి పేరుతో ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సం "లు నిండిన మహిళలకు ప్రతీ నెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతీ ఇంట్లో పిల్లలు ఎంత మంది చదువుతున్నా వారందరికీ ప్రతీ యేటా రూ. 15 వేల రూపాయలు, దీపం పథకం ద్వారా యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం జరుతుందని మహిళకు వివరించారు. ఆదే విధంగా అన్నదాత పథకం ద్వారా రైతులకు ప్రతియేటా రూ. 20 వేలు ఆర్థిక సహాయం, యువగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రతీ నెల రూ. 3వేల రూపాయలు, రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు, ఇంటింటికి మంచి నీరు పథకం ద్వారా ప్రతీ ఇంటికి ఉచిత రక్షిత మంచినీటి కనెక్షన్, బీసిలకు రక్షణ చట్టం, పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పూర్ టూ రిచ్ వంటి పథకాల గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల పై భారం మోపుతూ పాలన చేస్తుంది తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులను సృష్టించటం, ఉపాధి కల్పించటం తద్వారా సంక్షేమం అందించటం ఒక్క చంద్రన్న తోనే సాధ్యం అని రాష్ట్రంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి మన నారా చంద్రబాబు అని అలాగే అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. రాబోయే ఎలక్షన్ లో గ్రామల అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు టిడిపి కార్యకర్తలు, జెసి అభిమానులు,గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎకరానికి రూ.40వేలు నష్ట పరిహారం ఇవ్వాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రైతును ఆదుకోవాలని చిలమత్తూరు కేంద్రంలో తహశీల్దార్ నాగరాజు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో 32మండలాలకు గాను 21మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. మిగిలిన 11మండలాలు కరువు మండలాల జాబితాలో లేవు. తక్షణం 32 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించాలని, కరువు సహాయక చర్యలు చెపట్టాలన్నారు. రైతుల అన్ని రకాల అప్పులు మాఫీ చేయాలని, ప్రస్తుత రబీ పంటకు విత్తనాలు, ఎరువులు రైతులకు ఉచితంగా ఇవ్వాలని, ఈ సంవత్సరం సకాలంలో జిల్లాలో 2 లక్షల 84 వేల హెక్టార్లు సాగు కావలసి ఉండగా వర్షాభావం కారణంగా కేవలం 98,500 హెక్టార్లు మాత్రమే రైతులు సాగు చేశారు. 35% మాత్రమే భూమి సాగయింది మిగిలిన భూమి కూడా బీడుగా మిగిలి పోయాయి. సాగు చేసిన రైతులు కనీస పెట్టుబడి కూడా రాక తీవ్రంగా నష్టపోయాడు రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్న ప్రభుత్వాలు వామమాత్రపు సాయం కొంతమందికి మాత్రమే చేసి అందరి రైతులు ఆదుకున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు. గత 3సంవత్సరాలుగా పంట సాగు చేసి, పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతుల తీవ్రంగా నష్టపోయారు. ఈ సంవత్సరం పంట పెట్టి నష్టపోయిన రైతులు స్కేల్ ఆఫ్ ఫైనాన్సీ ప్రకారం ఎకరానికి రూ.45వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వర్షాలు లేక, భూగర్భ జలాలు అడుగంటడంతో మొక్కజొన్న పంట, మిరప, బొప్పాయి ఇతర ఉద్యాన వనపంటలను రైతులు సాగుచేసి, వంట చేతికి రాక తీవ్రంగా నష్టపోయారు. ఈ పంటలు సాగుచేసిన రైతులకు ఎకరానికి రూ.50వేలు సష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ జిల్లాలో మల్బరీ రైతులకు భావలసిన ఇన్సెంటివ్ ఇవ్వాలి. మోటర్లకు మీటర్లు పెట్టే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పాల రైతులకు ఒక లీటర్కు నాలుగు రూపాయలు ఇస్తామన్న హామీ వెంటనే అనులు చేసి పాల రైతులకు నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మి నారాయణ, చందు, నరసింహలు, నారయణప్ప, తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు

# ప్రజలు అండగా నిలవాలి

### -రాకెట్లలో 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించడానికి ఏపీకి ముఖ్యమంత్రి గా జగన్ సేవలు మరోసారి అవసరమని, ఆయనకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం రాకెట్ల గ్రామ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ శివమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధుల తో కలిసి తొలుత పాత సచివాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయం వద్ద సంక్షేమ పథకాల ప్రగతి బోర్డును ఈఓఆర్డి చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రామస్థాయిలో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా అందిన నగదు లబ్ధి వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు నిర్విరామంగా కొనసాగాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ సేవలు మరోసారి అవసరమని లబ్ధిదారులకు వివరించారు. వైయస్ జగన్ నాలుగున్నరెళ్ళ పాలనలో ప్రజలకు నేరుగా కోట్లాది రూపాయల లబ్ధి చేకూరినట్లు గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వము ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని తెలిపారు. ఇప్పటిదాకా అన్ని రకాల సంక్షేమ అభివృద్ధి పనులకు ఒక్క రాకెట్ల గ్రామానికే రూ.32కోట్ల లబ్ధి జరిగిందని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా వైయస్ జగన్ పాలన కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి జగన్ కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, వైయస్ జగన్ ను మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బోయ సుశీలమ్మ, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తేజనాథ్, ఉప సర్పంచ్ రామిరెడ్డి, దెయ్యాల నాగరాజు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రి స్వామి, ఆమిదాల ఎంపీటీసీ ఓబయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాప్తాడు గ్రామంలో

# "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ"



రాప్తాడు, మేజర్ న్యూస్ : రాప్తాడు గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంను మంగళవారం టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టబోతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ప్రజల ముందుకు వెళ్తుంటే గ్రామాలలో ఉన్న ప్రజలు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని పరిటాల సునితమ్మ గెలిస్తేనే మా బ్రతుకులు బాగుపడతాయని స్వాగతం పలుకుతున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప మరియు సీనియర్ నాయకులు సాకే జయరాముడు, పంపు విజయభాస్కర్, శివయ్య, టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.